RNI APTEL/26/A4265

# మీ తీర్పు

నిజం మా ధర్మం

ప్రజల పక్షమే మా స్వరం

తెలుగు జాతీయ వార పత్రిక

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ | సంపుటి 01 | సంచిక 05 | సంపాదకుడు : పూలంబేటి రాఘవేంద్రకుమార్ | 26 జూన్ 2026 - 02 జులై 2026 | పేజీలు : 8 | వెల 5-00

# అన్నా క్యాంటీన్ల నిర్వహణకు విరాళం

**అమరావతి(మీతీర్పు) :**
ఆంధ్రప్రదేశ్ స్టార్ హోటల్స్ అసోసియేషన్ సభ్యులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను సచివాలయంలో కలిసి అన్న క్యాంటీన్‌కు విరాళం అందించారు. తమ అసోసియేషన్ తరపున రూ.50 లక్షల చెక్కును సీఎంకు అందజేశారు. ఈ సందర్భంగా వారిని సీఎం అభినందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఏపీ స్టార్ హోటల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్, హయత్ ప్లేస్ ఛైర్మన్ ఆర్.వీ స్వామి, వైస్ ప్రెసిడెంట్ పవన్ కార్తీక్, సెక్రటరీ సీ.మూర్తి, తాజ్ వివాంత ఛైర్మన్ మలినేని రాజయ్య, మురళీ ఫార్చ్యూన్ హోటల్ ఛైర్మన్ ముత్తవరపు మురళీ, జీఆర్టీ హోటల్స్ అధినేత వి.శరణ్ ఉన్నారు.



# దువ్వూరు ఇంట పెళ్ళి సందడి

- శ్రీ చెంగాళ్ళమ్మ పరమేశ్వరి దేవస్థానం మాజీ చైర్మన్ దువ్వూరు బాలచంద్ర రెడ్డి ఇంట వివాహ మహోత్సవం
- అంగరంగ వైభవంగా దువ్వూరు కుమార్తె వర్షణీ వివాహ వేడుక
- హాజరైన అతిరథమహారథులు
- హాజరైన ఎంపీ మద్దెల గురుమూర్తి
- పాల్గొన్న మాజీ మంత్రి కాకాణి,మాజీ ఎమ్మెల్యేలు

కిలివేటి, బియ్యపు





**సూళ్లూరుపేట(మీతీర్పు):**
శ్రీ చెంగాళ్ళమ్మ పరమేశ్వరి దేవస్థానం మాజీ చైర్మన్, ప్రముఖ పారిశ్రామిక వేత్త, సూళ్లూరుపేట నియోజకవర్గ కీలక రాజకీయ నాయకులు దువ్వూరు బాలచంద్ర రెడ్డి ఇంట పెళ్ళి సందడి నెలకొంది. దువ్వూరు బాలచంద్ర రెడ్డి శ్రీమతి శారదా ల కుమార్తె వర్షణీ,.తిరుపతికి చెందిన అత్తురు నాగేశ్వర్ రెడ్డి శ్రీమతి పుష్పలత కుమారుడు బాబ్జి తో వర్షణీ వివాహ వేడుక మంగళవారం నాడు తిరుపతి లోని శ్రీ కన్వర్షన్ లో అంగరంగ వైభవంగా, అట్టహాసంగా అతిరథమహారథులు సమక్షంలో వైభవంగా జరిగింది. అతిధులును దువ్వూరు బాలచంద్ర రెడ్డి శ్రీమతి శారదా దంపతులు సాదరంగా ఆహ్వానించారు. వేద పండితులు వేద మంత్రాల మధ్య ఆకాశమంత పందిరి లో వర్షణీ బాబ్జి శివలు ఒక్కటయ్యారు. అతిరథమహారథులు నూతన దంపతులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మాజీ వ్యవసాయ శాఖ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఎంపీ మద్దెల గురుమూర్తి,మాజీ ఎమ్మెల్యేలు కిలివేటి సంజీవయ్య, బియ్యపు మధుసూదన్ రెడ్డి, చంద్రగిరి వైస్సార్సీపీ సమన్వయకర్త చెవిరెడ్డి మోహిత్ రెడ్డి, వైస్సార్సీపీ అగ్రనేతలు కామిరెడ్డి రాజారెడ్డి, వేనాటి రామచంద్ర రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి, వైస్సార్సీపీ నేతలు కళ్ళత్తురు శేఖర్ రెడ్డి, పర్వతరెడ్డి ప్రభాకర్ రెడ్డి, అలవల సురేష్, కర్లపూడి సురేష్ బాబు,భారీ సంఖ్యలో దువ్వూరు అభిమానులు అనుచరులు పాల్గొన్నారు.

# గనుల శాఖ పై ముఖ్యమంత్రి సమీక్ష





**అమరావతి(మీతీర్పు):**
గనుల శాఖ సంబంధిత అంశాలపై ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు మంగళవారం నాడు ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. మినరల్ వెల్త్‌పై మార్కెట్ క్యాపిటలైజేషన్‌కు ఉన్న అవకాశాలను అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా సీఎం సూచించారు. బీచ్ శాండ్, రేర్ ఎర్త్ మినరల్స్, ముడి ఇనుము లాంటి ఖనిజాల వ్యాల్యూ అడిషన్ ద్వారా గరిష్టంగా రెవెన్యూ ఆర్జనకు ఆస్కారం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీ కొల్లు రవీంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ సాయి ప్రసాద్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ ముఖేష్ కుమార్ మీనా, గనుల శాఖ, ఆర్ధిక శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# నాట్యకళాకారిణి నవ్య శ్రీ నాట్యం అదుర్స్

**కూచిపూడి కళాకారిణి ,మాస్టర్ కవితమ్మ ఆధ్వర్యంలో రాటదెలిన నవ్యశ్రీ**





**తిరుపతి(మీతీర్పు):** తిరుపతి నగరం లోని కోటి ఆర్ట్స్ మొదటి వార్షికోత్సవం ఘనంగా అంగరంగ వైభవంగా జరిగింది.కచప్పి ఆడిటోరియంలో జరిగిన కార్యక్రమంలో సూళ్లూరుపేట పట్టణానికి చెందిన కీర్తిప్రియ కూచిపూడి ఆకడిమి మాస్టర్ కవిత బృందం చేసినా నాట్యం ప్రేక్షకులను అలరించాయి. నాట్య కళాకారిణి చిన్నారి నవ్యశ్రీ చేసిన నాట్యం అందరిని ఆకట్టుకుంది. చప్పట్లతో చిన్నారి నవ్యశ్రీ కి అభినందనలు తెలియజేశారు ప్రేక్షకులు.కోటి ఆర్ట్స్ అధినేత కూచిపూడి మాస్టర్ కవిత ను శాలువా తో ఘనంగా సత్కరించి మెమెంటో అందజేశారు.

# అమరావతి నిర్మాణం పై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష

**పాల్గొన్న మంత్రి నారాయణ**



**అమరావతి (మీతీర్పు):**
అమరావతిలో నిర్మాణ పనుల పురోగతిపై సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు కాంట్రాక్టు సంస్థలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమీక్షా సమావేశంలో మంత్రి నారాయణ ఉన్నత అధికారులు పాల్గొని, అమరావతి పనులు పురోగతి గురించి వివరించారు.ప్రస్తుతం రూ.50,999 కోట్ల విలువైన పనులు కాంట్రాక్టు సంస్థలకు అప్పగించామని సీఎంకు మంత్రి నారాయణ వివరించారు.హౌసింగ్, ట్రంక్ ఇన్‌ఫ్రా, ఎల్‌పీఎస్ ఇన్‌ఫ్రా, అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయ టవర్లు వంటి ఐకానిక్ నిర్మాణాల పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ప్రస్తుతం 26,924 మంది కార్మికులు, 5,140కి పైగా భారీ యంత్రాలు నిర్మాణ పనుల్లో నిమగ్నమై ఉన్నాయని సీఎంకు వివరించారు.. అమరావతి నిర్మాణ పురోగతిని ప్రతి రెండు నెలలకు ఒకసారి స్వయంగా సమీక్షిస్తానని, దేశంలోనే అత్యుత్తమ, నివాసయోగ్య రాజధానిగా అమరావతిని తీర్చిదిద్దడంలో ప్రతి సంస్థ తనదైన ముద్ర వేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సూచించారు.

# ఎస్టీ మహిళపై దారుణం.. సభ్య సమాజానికే మచ్చ

- మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి
- బాధితురాలికి న్యాయం జరిగే వరకు వైయస్ఆర్సీపీ పోరాటం
- కావలిలో ఎరుకల మహిళపై జరిగిన దాడి అమానుషం.. సభ్య సమాజం తలదించుకునే ఘటన
- కుమారుడి ప్రేమ వ్యవహారం పేరుతో ఎస్టీ మహిళను వివస్త్రను చేసి దాడి చేశారు.
- బాధిత కుటుంబానికి న్యాయం చేయాల్సింది పోయి పోలీసులే బెదిరింపులకు పాల్పడ్డారు
- గూండా యాక్ట్ పెడతామని భయపెట్టి పోలీస్ స్టేషన్‌లో బలవంతంగా రాజీ పత్రాలపై సంతకాలు చేయించారు.
- ఎస్టీ మహిళను మతం మార్చుకున్నట్లు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించడం అత్యంత దారుణం.
- స్థానిక ఎమ్మెల్యే కావలికి కాపు కాస్తున్నారా.. లేక నేరస్తులకు కాపు కాస్తున్నారా? సమాధానం చెప్పాలి.
- మహిళలపై చేయి వేస్తే అదే చివరి రోజు అన్న చంద్రబాబు మాటలు ఏమయ్యాయి?
- బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు వైయస్ఆర్సీపీ
- అండగా నిలిచి న్యాయపోరాటం కొనసాగిస్తుంది.

తేల్చి చెప్పిన మాజీ మంత్రి కాకాణి గోవర్దన్ రెడ్డి





**కావలి (మీతీర్పు) :**
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా కావలిలో ఎరుకల సామాజిక వర్గానికి చెందిన ఓ ఎస్టీ మహిళపై జరిగిన దాడి సభ్య సమాజం తలదించుకునే ఘటన అని మాజీ మంత్రి, ఉమ్మడి నెల్లూరు జిల్లా వైయస్ఆర్సీపీ అధ్యక్షుడు డాక్టర్ కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ నేతలపై నిప్పులు చెరిగారు.తెలుగుదేశం పార్టీ నాయకుల అఘాయిత్యానికి గురైన బాధిత మహిళను మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డితో కలిసి పరామర్శించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. మహిళల భద్రత, గౌరవం గురించి గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం ఇటువంటి ఘటనల విషయంలో పూర్తిగా విఫలమైందని విమర్శించిన కాకాణి, బాధితురాలికి పూర్తి న్యాయం జరిగే వరకు వైయస్ఆర్సీపీ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. ఈ ఘటనలో బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ, అవసరమైతే న్యాయపోరాటం కూడా చేపడతామని హెచ్చరించారు.

ప్రెస్‌మీట్‌లో కాకాణి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ,సభ్య సమాజంలో ఉన్నామా అనే సందేహం కలుగుతోందిని,

కావలి పట్టణంలో ఎరుకల సామాజిక వర్గానికి చెందిన ఓ మహిళపై జరిగిన దాడి గురించి పార్టీ అధ్యక్షుడు ,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డితో కలిసి బాధిత కుటుంబాన్ని పరామర్శించాం. ఆమె చెప్పిన విషయాలు వింటుంటే మనం నిజంగా సభ్య సమాజంలో ఉన్నామా అనే సందేహం కలుగుతోంది. మహిళలు తలెత్తుకుని జీవించే పరిస్థితులు రాష్ట్రంలో ఉన్నాయా అనే ప్రశ్న తలెత్తుతోంది. బాధితురాలు కన్నీటి పర్యంతమై తనకు జరిగిన అన్యాయాన్ని వివరించింది. కుమారుడి ప్రేమ వ్యవహారం పేరుతో ఒక గిరిజన మహిళను వివస్త్రను చేసి, జుట్టు పట్టుకుని ఈడ్చుతూ కాళ్లతో, చేతులతో దాడి చేశారని వాపోయింది. దాడి నుంచి తప్పించుకునేందుకు ఇంట్లోకి వెళ్లి తలుపులు వేసుకుంటే, నిందితులు వెంటనే పోలీస్ స్టేషన్‌కు వెళ్లి కేసు పెట్టారని తెలిపింది. అనంతరం పోలీసులే బాధిత కుటుంబాన్ని స్టేషన్‌కు పిలిపించి గంటల తరబడి కూర్చోబెట్టారని బాధితురాలు వెల్లడించింది .

## - ఎన్‌కౌంటర్ చేస్తామని బెదిరింపులు

తన కుమారుడిపై ఎందుకు కేసు పెడుతున్నారని బాధిత మహిళ ప్రశ్నించగా, జరిగిన ఘటన బయటకు రాకూడదని, బయటకు వస్తే గూండా యాక్ట్ పెట్టి రౌడీషీట్ తెరిచి ఎన్‌కౌంటర్ చేస్తామని కూడా బెదిరించారని ఆమె ఆరోపిస్తోంది. గాయాలతో, అవమానభారంతో బాధపడుతున్న ఆ మహిళను ఆదుకోవాల్సింది పోయి పోలీస్ స్టేషన్‌లో నిర్బంధించి రాజీకి ఒత్తిడి తెచ్చారని చెబుతోంది. అంతేకాకుండా తహశీల్దార్ కార్యాలయంలో బలవంతంగా వేలిముద్రలు తీసుకుని ఇస్లాం మతం స్వీకరించినట్లు తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించారని ఆరోపిస్తోంది 'నాకు చదువు రాదు.. ఏ పత్రాలపై సంతకాలు చేయించారో కూడా తెలియదు' అని బాధిత మహిళ చెబుతోంది. ఈ వ్యవహారంలో బాధ్యులైన అధికారులు, సిబ్బంది ఎవరూ తప్పించుకోలేరు.

## - నేరస్తులకు కాపు కాస్తున్న ఎమ్మెల్యే

ఆ మహిళపై దాడి చేసిన ఇబ్రహీం గురించి స్థానికులను అడిగి తెలుసుకుంటే, ఆయన వల్ల బాధపడిన వారు ఈ కాలనీలో చాలామంది ఉన్నారని చెబుతున్నారు. స్థానిక ఎమ్మెల్యే కావలికి కాపు కాస్తానని ప్రజల ఓట్లు పొందారు. ఇప్పుడు నేను ఆయనను సూటిగా ప్రశ్నిస్తున్నాను.. మీరు కావలికి కాపు కాస్తున్నారా? లేక నేరస్తులకు కాపు కాస్తున్నారా? సమాధానం చెప్పాలి. ఒక మహిళ అఘాయిత్యానికి గురైతే ఆమెకు అండగా నిలవాల్సింది పోయి రాజకీయాలు మాట్లాడటం బాధాకరం. మేం రాజకీయాలు చేయడానికి రాలేదు. బాధిత మహిళ మా పార్టీకి చెందిన వారు కూడా కాదు. చాలామంది ఆమె టీడీపీ సానుభూతిపరురాలని

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## బారాషహీద్ లను దర్శించుకున్న మంత్రి ఆనం




**మీతీర్పు(నెల్లూరు):**
ప్రపంచంలోనే మతసామరస్యానికి నిలువెత్తు నిదర్శనమైన నెల్లూరు బారాషహీద్ దర్గాను సందర్శించి ప్రత్యేక ప్రార్థనల్లో మంత్రి ఆనం పాల్గొన్నారు. అనంతరం నెల్లూరు జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. భారతీయ సంస్కృతి, సర్వమత సామరస్యానికి ప్రతీకగా నిలిచిన నెల్లూరు రొట్టెల పండుగ భిన్న మతాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకువచ్చి సోదరభావం, ఐక్యతను చాటుతోందిని మంత్రి ఆనం పేర్కొన్నారు. శతాబ్దాలుగా కొనసాగుతున్న ఈ మహోన్నత సంప్రదాయం తరతరాలకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షిస్తున్నానుని మంత్రి ఆనం అన్నారు. ఈ సందర్భంగా దేశ ప్రజల సుఖశాంతులు, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రార్థనలు చేశారు.

## ఎస్టీ మహిళపై దారుణం.. సభ్య సమాజానికే మచ్చ



**మొదటిపేజీ తరువాయి..** చెబుతున్నారు. మేం పార్టీలు చూడటం లేదు. ఒక మహిళకు అన్యాయం జరిగితే మానవత్వంతో అండగా నిలవడానికే వచ్చాం. రాజకీయం చేయాలనుకుంటే ఇక్కడి వరకు రావాల్సిన అవసరం లేదు. ఘటనలోని వాస్తవాలు తెలుసుకున్న తర్వాతే మాట్లాడుతున్నాం.

**- కూటమి పాలనలో బాధితులే నిందితులు**

మహిళపై ఎవరైనా చేయి వేస్తే అదే వారి చివరి రోజు అవుతుందని ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్ద పెద్ద మాటలు చెప్పారు. కానీ తప్పు చేసిన వారిని శిక్షించడం బదులు వారికి అండగా నిలుస్తున్నారు. నిందితులను కాపాడుతూ బాధితులనే నిందితులుగా మార్చి, బెదిరించి రాజీ చేయించే పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది. బాధిత కుటుంబాన్ని బెదిరించిన పోలీసులపై, తప్పుడు ధ్రువీకరణ పత్రాలు ఇచ్చిన అధికారులపై విచారణ జరగాల్సిందే.
ఈ ఘటన తెలిసిన వెంటనే మా నాయకుడు వైయస్ జగన్ స్పందించి బాధిత కుటుంబానికి అండగా నిలవాలని ఆదేశించారు. మేం రాజకీయాల కోసం రాలేదు.. ఒక మహిళకు అన్యాయం జరిగితే మానవత్వంతో స్పందించడం మా బాధ్యత. బాధిత మహిళకు పూర్తిస్థాయి న్యాయం జరిగే వరకు మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో న్యాయపోరాటం కొనసాగిస్తాం. మహిళలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. నిరాధరణకు గురైన ప్రతి కుటుంబానికి వైయస్‌ఆర్‌సీపీ అండగా ఉంటుంది. బాధిత మహిళకు న్యాయం జరిగే వరకు వైయస్‌ఆర్‌సీపీ పోరాటం ఆగదు" అని కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు.

# రెండేళ్లలో ఏపీకి క్యూ కట్టిన పరిశ్రమలు :మంత్రి టీ. జి భరత్

- రెండేళ్ల పాలనలో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బ్రాండ్‌తోనే ఇది సాధ్యం
- 20 లక్షల ఉద్యోగాలు మా బాధ్యత







**అమరావతి(మీతీర్పు):**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామిక ప్రగతిలో సరికొత్త రికార్డులను సృష్టిస్తోందని రాష్ట్ర పరిశ్రమలు,వాణిజ్యం ఆహార శుద్ధి శాఖ మంత్రి టి.జి.భరత్ గుప్తా తెలిపారు. గత ప్రభుత్వం పారిశ్రామికవేత్తలను వేధించే సంస్కృతికి కూటమి ప్రభుత్వం పూర్తిగా చరమగీతం పాడిందని ఆయన స్పష్టం చేశారు.కేవలం రెండేళ్ల స్వల్ప కాలంలోనే రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకొచ్చామని, రాష్ట్ర ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ ద్వారా ఏకంగా రూ.7.66 లక్షల కోట్ల భారీ పెట్టుబడులను క్లియర్ చేసి గ్రౌండింగ్‌కు సిద్ధం చేసినట్లు ఆయన వెల్లడించారు.రాష్ట్రంలో కల్పించబోయే ఉద్యోగాలను ఆధార్‌తో అనసంధానం చేస్తున్నట్లు తెలిపారు.మంగళవారం సెక్రటేరియట్‌లో పరిశ్రమలు, ఫుడ్ ప్రాసెసింగ్ శాఖ అధికారులతో కలిసి నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి టి.జి భరత్ పారిశ్రామిక, గ్రీన్ ఎనర్జీ,ఆహార శుద్ధి రంగాలలో సాధించిన చారిత్రక విజయాలను సుదీర్ఘ వివరణలతో మీడియా ముందుంచారు.రాష్ట్రంలో భూ కేటాయింపుల ప్రక్రియను పారిశ్రామికవేత్తలకు అత్యంత సులభతరం చేస్తూ ల్యాండ్ పాలసీలో తీసుకొచ్చిన మార్పులను మంత్రి వివరించారు.గత ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ నాశనం అయ్యాయని,గతంలో ఒక పరిశ్రమ స్థాపించాలంటే అర ఎకరం భూమి కోసం కూడా నెలల తరబడి క్యాబినెట్ చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఆ విధానాన్ని రద్దు చేస్తూ 50 ఎకరాల లోపు ల్యాండ్ అలాట్‌మెంట్ ఫైల్స్ ఇకపై ఏపీఐఐసీ క్లియర్ చేసేలా జీవో తెచ్చామన్నారు.ఈ సరళీకరణ వల్ల పరిశ్రమలకు విజయవంతంగా భూ కేటాయింపులు పూర్తి చేశామని తెలిపారు.అదే సమయంలో పరిశ్రమల పేరుతో భూములు తీసుకుని పనులు ప్రారంభించకుండా లాక్ చేసి పెట్టుకుంటే ప్రభుత్వం ఊరుకోదని కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.ఇటీవలి కాలంలోనే 900 నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు.
రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో 175 ఎం.ఎస్.ఎంఈ పార్కులు ఏర్పాటుచేస్తున్నట్లు తెలిపారు.ఇంటింటికీ ఒక పారిశ్రామివేత్తను తయారుచేయాలన్న లక్ష్యంతో తాము పని చేస్తున్నట్లు చెప్పారు.గత ప్రభుత్వం ఏర్పడిన సమయంలో రాష్ట్రంలో 16 వేల ఫ్యాక్టరీలు ఉంటే ఏడాదికేడాది అవి తగ్గిపోతూ వచ్చాయన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన 20 లక్షల ఉద్యోగాల హామీ అనేది తమకు కేవలం రాజకీయ నినాదం కాదని, ఐదేళ్లలో సాధించి తీరాల్సిన ఒక చారిత్రక బాధ్యతని మంత్రి స్పష్టం చేశారు.అందుకే భారతదేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా కేవలం ఉద్యోగాల కల్పన, నిరంతర పర్యవేక్షణ కోసమే ఒక ప్రత్యేక మంత్రివర్గ ఉప సంఘం రాత్రింబవళ్లు పనిచేస్తోందన్నారు.వైజాగ్ గూగుల్ ~× డేటా సెంటర్, అమరావతి క్వాంటం వ్యాలీ మరియు ఎలక్ట్రానిక్స్ హబ్‌ల వంటి మెగా ప్రాజెక్టులన్నీ శరవేగంగా గ్రౌండ్ అవుతున్నాయని, దీనివల్ల అనుకున్న ఐదేళ్ల కాలంలో 20 లక్షల కంటే ఎక్కువే ఉద్యోగ అవకాశాలు లభించడం ఖాయమన్నారు.కొత్త పరిశ్రమలు తేవడంతో పాటు, ఇప్పటికే రాష్ట్రంలో ఉన్న పరిశ్రమల సమస్యలను నిరంతరం సమీక్షిస్తూ, సెంట్రల్ లెవెల్ క్లియరెన్సులు సైతం రాష్ట్ర ప్రభుత్వమే సార్ట్ అవుట్ చేస్తూ పారిశ్రామికవేత్తలకు పూర్తి కాన్ఫిడెన్స్ ఇస్తున్నామని తెలిపారు.
త్వరలో ప్రత్యేక 'ఏపీ టాయ్స్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ', రాష్ట్రాన్ని ఫర్నిచర్ హబ్‌గా మార్చే 'ఫర్నిచర్ మ్యానుఫ్యాక్చరింగ్ పాలసీ పెద్ద ఇండస్ట్రియల్ పార్కులలో పనిచేసే కార్మికులు, ఉద్యోగుల వసతి కొరకు అత్యాధునిక మౌలిక వసతులతో కూడిన 'ఇండస్ట్రియల్ హౌసింగ్ పాలసీ' లు త్వరలోనే అమలులోకి రానున్నాయని మంత్రి ప్రకటించారు.ఆహార శుద్ధి రంగంలో ఆంధ్రప్రదేశ్ సాధించిన తిరుగులేని ప్రగతిని, ముఖ్యమంత్రి "సీడ్ టు ప్లేట్" (విత్తనం నుండి విస్తరి వరకు) ఇంటిగ్రేటెడ్ వాల్యూ చైన్ విజన్‌ను వివరించారు.ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో రూ.30 వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే 50 శాతం తీసుకొచ్చామన్నారు.వీటి ద్వారా వేలాది మందికి ఉద్యోగాలు వస్తాయన్నారు.భారతదేశం మొత్తం ఉత్పత్తి అయ్యే కోకో బీన్స్‌లో ఏకంగా 50శాతం వాటా మన ఆంధ్రప్రదేశ్‌దేనని చెప్పారు.అదేవిధంగా కర్నూలు జిల్లా పత్తికొండ ప్రాంతంలో రైతులు టమాటోలను రోడ్డుపై పారబోసే పరిస్థితి లేకుండా,కేంద్ర-రాష్ట్ర 50:50 భాగస్వామ్యంతో కూడిన ఆపరేషన్ గ్రీన్స్ కింద నిర్మిస్తున్న భారీ టమాటో ప్రాసెసింగ్ ప్లాంట్ త్వరలో ప్రారంభం అవుతుందన్నారు.కేంద్ర ప్రభుత్వ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ పథకం అమలులో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే మొదటి స్థానం సాధించిందని, కేంద్ర మంత్రి చేతుల మీదుగా ప్రారంభమైన ఐఐటి తిరుపతి ఇన్క్యుబేషన్ సెంటర్ లో మ్యాంగో, టమాటో, సిట్రస్ ప్రాసెసింగ్ విజయవంతంగా నడుస్తోందని చెప్పారు.వచ్చే నెల కల్లా పూర్తి కాబోయే అనకాపల్లి ప్లాంట్ లో జాక్ ఫ్రూట్ (పనసపండు), మిల్లెట్స్ ప్రాసెసింగ్ యూనిట్లను స్టేట్-ఆఫ్-ది-ఆర్ట్ ఫెసిలిటీస్‌తో అందుబాటులోకి తెస్తున్నామని వివరించారు.
దావోస్ వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వేదికగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ అంతర్జాతీయ పారిశ్రామిక దిగ్గజాలతో జరిపిన నిరంతర చర్చల వల్ల అంతర్జాతీయంగా రాష్ట్ర ప్రతిష్ట అమాంతం పెరిగిందని మంత్రి టి.జి. భరత్ పేర్కొన్నారు.ఏ ఇతర రాష్ట్రం చేయనంతగా ఏపీని ప్రమోట్ చేశామన వివరించారు.ఆర్సెలార్ మిట్టల్ అధినేత ఆదిత్య మిట్టల్, ఎల్జీ ఎలక్ట్రానిక్స్ గ్లోబల్ ప్రెసిడెంట్, గూగుల్ సీఈఓల వంటి గ్లోబల్ లీడర్లు ఏపీ లీడర్‌షిప్, పారదర్శక పాలసీలపై స్వచ్ఛందంగా ప్రశంసల వర్షం కురిపిస్తూ అధికారిక టెస్టిమోయల్స్ ఇవ్వడం రాష్ట్రానికి గర్వకారణమన్నారు.'విజన్ 2047' లో భాగంగా వరల్డ్ బ్యాంక్ నీతి ఆయోగ్ సాయంతో విశాఖపట్నం, అమరావతి, తిరుపతి ప్రాంతాలను 3 మేజర్ ఎకనామిక్, రీజియన్స్‌గా డెవలప్ చేస్తున్నామని, ఇందులో భాగంగా వైజాగ్ ఎకనామిక్ రీజియన్ కింద 200 ఎకరాల విస్తీర్ణంలో 3 భారీ ఫుడ్ పార్కులను నెలకొల్పుతున్నామని, జేఎస్‌డబ్ల్యూ పార్కులో కూడా మెగా యూనిట్ వచ్చేలా చర్చలు జరిగాయని తెలిపారు.100 శాతం ఆహార దిగుమతులపై ఆధారపడే దుబాయ్ వంటి గల్ఫ్ దేశాలకు ఆంధ్రప్రదేశ్‌ను ప్రధాన 'ఫుడ్ సప్లై హబ్' గా మార్చేందుకు దుబాయ్ మంత్రులతో జరిపిన చర్చలు సఫలీకృతమయ్యాయని, దేశ రాజధానిలో జరిగిన 'వరల్డ్ ఫుడ్ ఇండియా' లోనూ ఏపీ స్టాల్‌కు అంతర్జాతీయంగా అద్భుత రెస్పాన్స్ వచ్చిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇన్వెస్టర్లను ఒకే వేదికపైకి తెచ్చేందుకు ఈ ఏడాది నవంబర్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా 'గ్లోబల్ పార్టనర్‌షిప్ సమ్మిట్' ను నిర్వహించబోతోందని తెలిపారు.దీని ప్రమోషన్ కోసం ముంబై, ఢిల్లీ, బెంగళూరు, కోల్‌కతా,అహ్మదాబాద్ లతో పాటు విదేశాల్లోనూ భారీ రోడ్ షోలు నిర్వహించబోతున్నామని మంత్రి వెల్లడించారు.అలాగే గిరిజన ప్రాంతాల వరప్రసాదమైన, అంతర్జాతీయంగా భౌగోళిక గుర్తింపు పొందిన 'అరకు కాఫీ' క్రేజ్‌ను గ్లోబల్ మార్కెట్‌లో మరింత అగ్రెసివ్‌గా వాడుకుంటూ, గిరిజన రైతులకు గరిష్ట లబ్ధి చేకూర్చేలా దీని ఎంటైర్ వాల్యూ చైన్‌ను అంతర్జాతీయ బ్రాండింగ్‌ను సరికొత్త గ్లోబల్ వింగ్ ద్వారా ముందుకు తీసుకెళ్తున్నామని మంత్రి టి.జి. భరత్ స్పష్టం చేశారు.
గత ప్రభుత్వంలో ఉన్న అధికారులే ఇప్పుడు ఉన్నారని, నాయకుడు మారడం వల్ల రాష్ట్రంలో అభివృద్ధి కనిపిస్తోందన్నారు.కేవలం సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్ ద్వారా రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తోందన్నారు.గత ప్రభుత్వ పాలనకు కూటమి ప్రభుత్వ పాలనకు మార్పు స్పష్టంగా కనిపిస్తోందన్నారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత దేశ విదేశాల్లోని పెట్టుబడిదారుల్లో నమ్మకం కలిగించామన్నారు.ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి కనబరుస్తున్నారన్నారు.పార్టనర్ షిప్ సమ్మిట్లో వచ్చిన పెట్టుబడుల్లో ఇప్పటికే 40 శాతానికి పైగా గ్రౌండింగ్ అవుతున్నాయన్నారు.ప్రతి ఒక్క కంపెనీతో మాట్లాడి వారి ఇబ్బందులు తెలుసుకొని పరిష్కరించే దిశలో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో వచ్చిన పెట్టుబడుల్లో వచ్చిన ఉద్యోగాల జాబితాను ఆధార్‌కార్డుతో అనుసంధానం చేసే ప్రక్రియ జరుగుతోందని త్వరలో వివరాలు వెల్లడిస్తామని చెప్పారు.
ఈమీడియా సమావేశంలో పారిశ్రామిక మరియు వాణిజ్య శాఖ కార్యదర్శి డాక్టర్ ఎన్.యువరాజ్, ఎక్స్ అఫిషియో ప్రిన్సిపల్ సెక్రటరీ చిరంజీవి చౌదరి,ఎపిఐఐసీ ఎండీ దినేష్ కుమార్,ఇండస్ట్రీస్ శాఖ డైరక్టర్ ఎస్.బన్సాల్, ఫుడ్ ప్రాసెసింగ్ సోసైటీ సీఈవో జి.శేఖర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖ లో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### పాల్గొన్న మంత్రి నారా లోకేష్



**విశాఖపట్నం(మీతీర్పు) :**
విశాఖలో కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం తొలి స్నాతకోత్సవం ఘనంగా జరిగింది. ప్రతిభ చూపిన విద్యార్థులకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా బంగారు పతకాలు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మంత్రి నారా లోకేశ్ పాల్గొని ఏపీ విద్యా సంస్కరణల గురించి వివరించారు..




## ఏరువాక పౌర్ణమి వచ్చినా దెందులూరుకు సాగు నీరు రాలేదు:మాజీ ఎమ్మెల్యే అబ్బయ్య చౌదరి

**కూటమి ప్రభుత్వం రైతాంగం గురించి పట్టించుకోవడం లేదు**

**మేము విత్తనం నుండి పంట కొనుగోలు**

**దాకా రైతన్నలకు అండగా నిలిచాము**

**జగనన్న హాయంలో ప్రతీ సంవత్సరం నీళ్లు అందించాము**

**ఇప్పుడు అన్నిటికీ కరువే - ఇప్పటికైనా ప్రభుత్వం కళ్ళు తెరవాలి**

**దెందులూరు(మీతీర్పు):**
కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దెందులూరు నియోజకవర్గంలో రైతాంగానికి జరిగిన మేలు ఏది లేదని, వారు పూర్తిగా నష్టపోతున్నారని దెందులూరు మాజీ శాసన సభ్యులు మరియు వైఎస్సార్సీపీ అసెంబ్లీ నియోజక వర్గ సమన్వయకర్త శ్రీ కొఠారు అబ్బయ్య చౌదరి విమర్శించారు. జగనన్న హయాం లో రైతులకు అండగా నిలబడి నిర్వహించిన పథకాలను తీసేసి, రైతు భరోసా కేంద్రాలను నిర్వీర్యం చేసి, అన్నదాతలను కష్టాల పాలు చేయడమే లక్ష్యంగా చంద్రబాబు గారు పని చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రైతన్నలు ఒక పక్కన కావాల్సినన్ని విత్తనాలు, ఎరువులు దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతూ, మరో పక్కన దొరికిన వాటితో పంట వేసి ఆరుగాలం శ్రమించి సాగు చేసాక, గిట్టుబాటు ధరలు లేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. ఇప్పుడు సమయానికి పోలవరం కుడి కాలువ నుండి దెందులూరు నియోజక వర్గానికి నీరు కూడా విడుదల కాలేదని, ఫలితంగా పంటలు పండించే అవకాశం దెబ్బతింటున్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన చెబుతూ, ప్రభుత్వం రైతులకు కొండంత వాగ్దానాలు ఇచ్చి ఏమి చేయడం లేదని శ్రీ అబ్బయ్య చౌదరి ఆగ్రహం వ్యక్తం చేశారు.తమా హాయాంలో రైతన్నలకు పూర్తిగా అండగా నిలబడ్డామని, ముఖ్యంగా ఏరువాక పూర్ణమి కి కాలువ నీటిని విడుదల చేసి వేల ఎకరాలకు నీళ్ళు అందించి రైతన్నలకు ఆనందం పంచామని ఆయన పేర్కొంటూ, ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం ఆలస్యం చేయకుండా వెంటనే పోలవరం కుడి కాలువ నుండి సాగు నీటిని విడుదల చేయాలని ఆయన డిమాండు చేశారు.



మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# ప్రజల కష్టాలు తీర్చే పవర్ హౌస్‌లా పంచాయతీరాజ్ వ్యవస్థ మారాలి

- ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- గత ప్రభుత్వ విజన్ లేని పాలన వల్లే పంచాయతీలు దెబ్బ తిన్నాయి
- గత రెండేళ్లలో గ్రామ పంచాయతీల ఖాతాల్లోకి నేరుగా రూ.4,200 కోట్లు బదిలీ
- వ్యవస్థలు బలంగా నడవాలంటే ఉద్యోగుల పాత్రే కీలకం
- ప్రజల కోసం మీరు ఒక అడుగు వేస్తే... మీ కోసం నేను వంద అడుగులు వేస్తా
- మనం చేసే ప్రతి పనిలో పారదర్శకత ఉండాలి
- వెంకట కృష్ణ లాంటి అధికారుల వల్లే ప్రభుత్వ వ్యవస్థలపై
- ప్రజలకు నమ్మకం పెరుగుతుంది
- పంచాయతీరాజ్ వ్యవస్థలో ఆయన ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారు
- ప్రభుత్వ అదనపు కార్యదర్శి శ్రీ కె. వెంకటకృష్ణ పదవీ
- విరమణ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రివర్యులు శ్రీ పవన్ కళ్యాణ్



పంచాయతీరాజ్ వ్యవస్థ కేవలం పిటీషన్లు తీసుకొని వాటిని పైకి నెట్టేసే వ్యవస్థలా కాకుండా... ప్రజల కష్టాలు తీర్చే పవర్‌హౌస్ లా మారాలని ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ పిలుపునిచ్చారు. గత ప్రభుత్వ హయాంలో సరైన ప్రణాళికలు, విజన్ లేకపోవడం వల్లే గ్రామ పంచాయతీలు తమ పూర్తి సామర్థ్యాన్ని కోల్పోయి నిర్వీర్యమయ్యాయని, స్థానిక సంస్థల నిధులను దారి మళ్లించడం, గ్రామ సభలను నిర్లక్ష్యం చేయడం వల్ల గ్రామీణ స్వపరిపాలన వ్యవస్థ తీవ్రంగా దెబ్బతిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ లోపాలను సరిదిద్ది, ప్రస్తుత కూటమి ప్రభుత్వం గ్రామ పంచాయతీలను మళ్లీ పూర్వవైభవానికి తీసుకురావడానికి గట్టి పట్టుదలతో పని చేస్తుందని స్పష్టం చేశారు. గడిచిన రెండేళ్ల కాలంలో రూ.4200 కోట్ల నిధులను నేరుగా గ్రామ పంచాయతీల ఖాతాలకు బదిలీ చేశామని తెలిపారు. మంగళవారం రాత్రి ప్రభుత్వ అదనపు కార్యదర్శి, ఉప ముఖ్యమంత్రి ఒ.ఎస్.డి. శ్రీ కతారి వెంకటకృష్ణ పదవీ విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా శ్రీ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... "పాలనాపరంగా నాకు పెద్దగా అనుభవం లేకపోయినా, 2 లక్షల మంది ఉద్యోగులతో కూడిన పంచాయతీరాజ్ వ్యవస్థను ఇంత విజయవంతంగా నిర్వహించడానికి శ్రీ వెంకట కృష్ణ గారే కారణం. ఆయన దగ్గర ఒక విద్యార్థిలా మారి ఎన్నో పాఠాలు నేర్చుకున్నాను. 36 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో ఆయనపై చిన్నపాటి మరక కూడా లేదు. పంచాయతీరాజ్ వ్యవస్థలో ఆయన ఎన్నో సంస్కరణలు తీసుకువచ్చారు. అలాంటి వ్యక్తి రిటైర్ అయిపోతున్నారని తెలియగానే భుజం కొట్టేసినట్లు అనిపించింది. అందుకే ఆయన సేవలు మరో మూడేళ్లు కొనసాగేలా చర్యలు తీసుకున్నాని తెలిపారు.

### ఇటువంటి అధికారుల వల్లే వ్యవస్థలపై నమ్మకం పెరుగుతుంది

ప్రజల జీవితాల్లో వెలుగులు నింపే ఎన్నో ఉన్నతమైన ప్రభుత్వ పథకాల రూపకల్పనలో ఆయన ముద్ర స్పష్టంగా కనిపిస్తుంది. కేవలం పథకాలను రూపొందించడమే కాదు... ప్రభుత్వ వ్యవస్థల నియంత్రణలో, ప్రగతిశీల అభివృద్ధిలో, అత్యుత్తమ పరిపాలనా విధానాల అమలులో ఆయన చూపిన చొరవ అసాధారణమైనది. ప్రభుత్వ రంగంలో ఆయనకున్న అపార అనుభవం, సంక్లిష్ట సమయాల్లో ఆయన తీసుకున్న కీలక నిర్ణయాలు, చూపిన మేధస్సు నేటికీ, రేపటికీ ఎప్పటికీ ఎంతో మంది అధికారులకు, ఉద్యోగులకు ఒక దిక్సూచిలా, మార్గదర్శకంగా నిలుస్తాయి. పాలసీ మేకింగ్ నుంచి అడ్మినిస్ట్రేటివ్ రిఫార్మ్స్ వరకు.. హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ నుండి బడ్జెట్ అండ్ ఫైనాన్షియల్ ప్లానింగ్ వరకు.. యాంటీ కరప్షన్ స్ట్రాటజీస్ నుంచి లీగల్ అఫైర్స్ వరకు ప్రభుత్వ యంత్రాంగంలోని ప్రతి విభాగంలోనూ ఆయన ముద్ర కనిపిస్తుంది. ఇటువంటి అధికారుల వల్లే ప్రభుత్వ వ్యవస్థలపై ప్రజల్లో నమ్మకం రెట్టింపు అవ్వడంతో పాటు, వ్యవస్థలు బలోపేతం అవుతాయి.

### ఉద్యోగుల మనోధైర్యం దెబ్బతిననివ్వం

ప్రజలకు సేవలు సక్రమంగా అందాలన్నా, వ్యవస్థలు బలంగా నడవాలన్నా అందులో పనిచేసే ఉద్యోగులు పాత్ర కీలకం. మీ స్థాయిలో తెగని సమస్య ఉంటే నా దృష్టికి తీసుకురండి... దానికి మనందరం కలిసి దారి వెతుకుదాం. మీరు ప్రజల కోసం ఒక అడుగు ముందుకేసి కమిట్‌మెంట్‌తో నిలబడితే... మీ కోసం నేను వంద అడుగులు వేయడానికి సిద్ధంగా ఉన్నాను.

గాలివీడులో ఎంపీడీవోపై దాడి జరిగితే నేనే స్వయంగా వెళ్లి ఆయనకు భరోసా కల్పించాను. శ్రీశైలం సమీపంలోని శిఖరం చెక్‌పోస్ట్ దగ్గర అటవీశాఖ ఉద్యోగులపై దాడి చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేశాం. బాధితులను కలిసి భరోసా కల్పించాం. విధి నిర్వహణలో భాగంగా ఉద్యోగులు ఎదుర్కొనే కేసులు త్వరగా తేలకపోవడం వల్ల అర్హులైన వారు తమకు రావలసిన పదోన్నతులను కోల్పోతున్నారు. జీవితాంతం సేవ చేసిన ఉద్యోగులకు విశ్రాంత కాలంలో అందాల్సిన రిటైర్మెంట్ బెనిఫిట్స్ అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సుదీర్ఘ కాలంపాటు విచారణలను సాగదీయడం వల్ల ఉద్యోగులు తీవ్ర మానసిక క్షోభకు గురై, వారి మనోధైర్యం దెబ్బతింటుంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ, గ్రామీణ నీటి సరఫరా శాఖల పరిధిలోని కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాము. విచారణ ప్రక్రియలను వేగంగా ముగించి, నిర్దోషులుగా తేలిన ఉద్యోగులకు తక్షణమే లబ్ధి చేకూర్చేలా చూశాము. గతంలో ప్రమోషన్ కావాలంటే పైరవీలు చేయాలి... బదిలీ కావాలంటే సిఫార్సులు పెట్టాలి. కానీ ఇప్పుడు ఆ పాత సిస్టమ్ కు ముగింపు పలికాం. ఉద్యోగుల ప్రమోషన్లు, బదిలీలు, శిక్షణ ప్రక్రియలలో పూర్తి పారదర్శకతతో వ్యవహరించాం. అలా వ్యవహరించాం కాబట్టే మునుపెన్నడూ లేని విధంగా పంచాయతీరాజ్ శాఖలో ఏకంగా 10 వేలకు పైగా ప్రమోషన్లను అత్యంత పారదర్శకంగా కల్పించగలిగాం. పంచాయతీరాజ్ ఉద్యోగులు ఇతర ప్రభుత్వ శాఖల పనితీరును అర్థం చేసుకోవడానికి దాదాపు 24 శాఖలలో డెప్యుటేషన్ పై పనిచేసేందుకు అనుమతి ఇచ్చాం. సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలకు మరింత చేరువ చేస్తూ, డివిజన్ స్థాయి అధికారులందరినీ ఒకే గొడుగు కిందికి తీసుకురావడానికి డీఎల్డీవో కార్యాలయాలు తీసుకొచ్చాం. కొన్ని దశాబ్దాలుగా ప్రమోషన్లకు నోచుకోని 77 మంది అధికారులకు జెడ్పీ సీఈవోలు గా ప్రమోషన్లు కల్పించాం.

### అందరూ ఒక టీమ్‌గా పని చేయాలి

ప్రభుత్వం అందిస్తున్న అండను, స్ఫూర్తిని పూర్తిగా అర్థం చేసుకుని, మీరంతా పంచాయతీరాజ్ వ్యవస్థలో ఒక నూతన వరవడిని తీసుకురావాలి. సీఈవో నుంచి పంచాయతీ అభివృద్ధి అధికారి వరకు అందరూ ఒక టీమ్ గా పనిచేస్తేనే ప్రభుత్వ లక్ష్యాలు ప్రతి పేదవాడి ఇంటి గడప చేరతాయి. మనం చేసే ప్రతి పనిలో పారదర్శకత ఉండాలి... అప్పుడే జనం మనతో నడుస్తారు. ప్రజలు భాగస్వాములు కానిదే ఏ సమాజంలోనూ మార్పు రాదు. ప్రజల చేతులకు కేవలం డబ్బులు అందించడం కాదు... ఊరి బాధ్యతను కూడా వాళ్ల చేతుల్లో పెట్టినప్పుడే అసలైన మార్పు మొదలవుతుంది. ఆ భాగస్వామ్యమే వున పంచాయతీలకు అసలైన బలమవుతుంది. అధికారులు కూడా ప్రజలను కేవలం పథకాలు తీసుకునే 'లబ్ధిదారులు'గా కాకుండా, గ్రామాభివృద్ధిలో కీలక భాగస్వాములుగా గుర్తించినప్పుడే నిజమైన గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుంది.






### ఆక్రమణలకు గురైన భూములను కాపాడాలి

గత ప్రభుత్వ హయాంలో గ్రేజింగ్ ల్యాండ్స్, కమ్యూనిటీ ల్యాండ్స్, కుంటలు, ఇతర ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురయ్యాయి. అధికారులు పూర్తి బాధ్యత తీసుకుని ఈ భూములను కాపాడాలి. వారు క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి, ఆక్రమణలను గుర్తించి, తగిన చర్యలు తీసుకోవడం ద్వారానే పంచాయతీ ఆస్తులకు రక్షణ లభిస్తుంది.

### అది క్షేత్రస్థాయి పాలన వైఫల్యమే

చిన్న సమస్యల కోసం కూడా ప్రజలు సీఎం, డిప్యూటీ సీఎంల దాకా రావాల్సి రావడం మన క్షేత్రస్థాయి పాలన వైఫల్యానికి నిదర్శనం. నెల్లూరు జిల్లా గజ్జలవారిపల్లి గ్రామంలో రోడ్డు లేక బురదలో ఇబ్బంది పడుతున్నామని చిన్నారులు సోషల్ మీడియా ద్వారా నా దృష్టికి తెచ్చారు. ఆ సమస్య తెలిసిన వెంటనే రోడ్డు నిర్మాణానికి పరిపాలన అనుమతులు మంజూరు చేశాం. అయితే దీనిని నేను ఒక విజయంగా భావించడం లేదు. అంత చిన్న సమస్య కూడా స్థానికంగా పరిష్కారం కాకపోవడం మన ఫెయిల్యూర్ గా భావిస్తున్నాను. అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యత తీసుకుని, స్థానిక సమస్యలను గ్రామ, మండల స్థాయిలోనే పరిష్కరించేలా మెకానిజంను బలోపేతం చేయాల'న్నారు.

## విద్యారంగంలో ఏపీ మోడల్‌కు మరో గుర్తింపు: మంత్రి నారా లోకేష్



**మీతీర్పు(విజయనగరం):**
విజయనగరం భోగాపురంలోని పీఎంశ్రీ ఏపీ మోడల్ స్కూల్‌ను కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌తో కలిసి మంత్రి నారా లోకేష్ పరిశీలించారు. ఆధునిక బోధన విధానాలు, డిజిటల్ లెర్నింగ్, స్కిల్ ల్యాబ్స్, లీప్ డ్యాష్‌బోర్డ్, విద్యార్థుల అభ్యసన ఫలితాలను పరిశీలించారు. ఏపీ విద్యా సంస్కరణలపై మంత్రి లోకేష్ కృషిని కేంద్ర మంత్రి అభినందించారు.మంత్రి లోకేష్ చేస్తున్న సేవలు పై కేంద్ర మంత్రి ప్రశంసలు కురిపించారు.





## మామిడి రైతులకు మద్దతు గా వైస్సార్సీపీ భారీ ఎత్తున నిరసన కార్యక్రమం

**మామిడి రైతులను ప్రభుత్వం న్యాయం చేయాలని కోరిన వైస్సార్సీపీ నేతలు.. ఉమ్మడి చిత్తూరు జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షుడు భూమున కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మహధర్నా**









**జీడీ నెల్లూరు(మీతీర్పు) :**

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో జీడీ నెల్లూరు లో సోమవారం వైస్సార్సీపీ నేతలు ఆధ్వర్యంలో మామిడి రైతుల కు మద్దతు గా మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు.కూటమి ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవడం లో విఫలం కావడంతో ఈ మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు భూమన కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు.మామిడి రైతులకు కనీస మద్దతు ధర ప్రకటించి కొనుగోలు చేసిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. జీడీ నెల్లూరులో నిర్వహించిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శాంతియుత నిరసన కార్యక్రమంలో అన్ని నియోజకవర్గాలకు చెందిన సమన్వయకర్తలు మరియు వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, భారీ సంఖ్యలో మామిడి రైతులు పాల్గొన్నారు.

## మాజీ సీఎం జగన్ తో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి భేటీ





**తాడేపల్లి(మీతీర్పు):**
నెల్లూరు నగర వైస్సార్సీపీ సమన్వయకర్త, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. తాడేపల్లి లోని మాజీ సీఎం జగన్ నివాసంలో ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి కలిసి, నెల్లూరు నగర నియోజకవర్గంలో జరుగుతున్న పార్టీ అభివృద్ధి గురించి తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి కి మాజీ సీఎం జగన్ గట్టి బోరోసా ఇచ్చి అధైర్య పడవద్దు అండగా ఉంటానని ధైర్యం చెప్పారు.

## మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికిన యువనేత పరిటాల శ్రీరామ్





**అనంతపురం(మీతీర్పు):**
అనంతపురంలో జరుగుతోన్న కేంద్రీయ విశ్వవిద్యాలయం.. తొలి స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొనడానికి విచ్చేసిన టీడీపీ నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ ఐటి, విద్యాశాఖ మంత్రి,యువనేత, ముఖ్యమంత్రి చంద్రబాబు తనయుడు,నారా లోకేష్ కు పుట్టపర్తి విమానాశ్రయంలో ధర్మవరం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి ,యువనేత పరిటాల శ్రీరామ్ ఘనంగా స్వాగతం పలికి, శాలువతో సత్కరించి తన అభిమానాన్ని ఘనంగా చాటుకున్నారు. ఈ సందర్భంగా ధర్మవరం అభివృద్ధికి సహాయసహకారాలు అందించాలని పరిటాల శ్రీరామ్ కోరారు. మంత్రి నారా లోకేష్ పరిటాల వినతి పట్ల సానుకూలంగా స్పందించి పూర్తి స్థాయిలో సహాయసహకారాలు అందించి ధర్మవరం అభివృద్ధి కి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## అమ్మవారి ఆశీస్సులతో ప్రజాసేవకు మరింత అంకితం:ఎమ్మెల్యే విజయ శ్రీ



**మీతీర్పు(దొరవారిసత్రం):**
దొరవారిసత్రం మండలం పాలెంపాడు గ్రామంలో నిర్వహించిన శ్రీ అంకమ్మ తల్లి కుంభాభిషేక మహోత్సవంలో ,సూళ్లూరుపేట నియోజకవర్గ శాసనసభ్యురాలు డా. శ్రీమతి నెలవల విజయశ్రీ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు.సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవాసులందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలతో ఉండాలని ప్రార్థించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులను ఆప్యాయంగా కలుసుకుని వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఎమ్మెల్యే విజయశ్రీ కి గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి, అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో దొరవారిసత్రం తెలుగుదేశం పార్టీ నేతలు పాల్గొన్నారు.



# మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవీస్ తో ఉప ముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ భేటీ

**తూర్పు కనుమల్లో పులుల సంరక్షణ చర్యలపై చర్చ**

**ఆంధ్రప్రదేశ్ కి రెండు ఆడ పులులు ఇస్తున్నందుకు కృతజ్ఞతలు**





**మీతీర్పు(అమరావతి):**
మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ దేవేంద్ర ఫడ్నవిస్ ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ భేటీలో ఇరు రాష్ట్రాల మధ్య పరస్పర ప్రయోజనాలకు సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. మంగళవారం ముంబైలోని మహారాష్ట్ర ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ భేటీలో తూర్పు కనుమల్లో పులుల సంరక్షణ, మహారాష్ట్ర నుంచి రాష్ట్రానికి రెండు ఆడ పులులు ఇచ్చే అంశాలపై ఇరువురు నేతల మధ్య ఫలవంతమైన చర్చలు సాగాయి. ఉమ్మడి ప్రయోజనాలకు సంబంధించి భవిష్యత్తులో మరింత సహకరించుకోవాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "ఆంధ్ర ప్రదేశ్‌లోని తూర్పు కనుమల ప్రాంతంలో ఆడ పులుల సంఖ్య గణనీయంగా తగ్గడంతో జన్యుపరమైన సమస్యలు తలెత్తాయి. ఈ క్రమంలో పులుల సంఖ్య పునరుద్ధరణకు మహారాష్ట్ర ప్రభుత్వ సహకారం తీసుకుంటున్నాం. ఆంధ్రప్రదేశ్ కు రెండు ఆడ పులులు ఇచ్చేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. వారు అందిస్తున్న సహకారానికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. తూర్పు కనుమలలో పులుల సంరక్షణ చరిత్రలో ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలిచిపోతుంది. తూర్పు కనుమల్లో ఆడ పులుల ప్రవేశంతో అంతరసంతానోత్పత్తి (×అఎతీవవసఱఅస్త్ర) సమస్యలను అధిగమించడంతోపాటు, జన్యు వైవిధ్యం పెరిగి, పులుల సంఖ్య దీర్ఘకాలిక స్థిరత్వానికి దోహదపడుతుంది. తద్వారా తూర్పు కనుమలలో ఆరోగ్యకరమైన, స్వయం సమృద్ధి కలిగిన పులుల ఆవాస వ్యవస్థ ఏర్పడుతుంది.

శాస్త్రీయ విధానాలు, స్థిరమైన వన్యప్రాణి నిర్వహణ ఆధారంగా జీవ వైవిధ్య పరిరక్షణకు ఇరు రాష్ట్రాలు కట్టుబడి ఉన్నాయన్న అంశాన్ని ఈ సంయుక్త సంరక్షణ కార్యచరణ ప్రతిబింబిస్తోంది. ఆంధ్రప్రదేశ్--మహారాష్ట్ర రాష్ట్రాల మధ్య ఏర్పడిన ఈ భాగస్వామ్యం తూర్పు కనుమలలో పులుల దీర్ఘకాలిక సంరక్షణకు విశేషంగా దోహదపడుతుందని విశ్వసిస్తున్నాం. ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లడంలో మాకు నిరంతరం మార్గదర్శకత్వం అందిస్తున్న కేంద్ర అటవీ, పర్యావరణ, వాతావరణ మార్పుల శాఖ మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ కూడా ఈ సందర్భంగా ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. వన్యప్రాణి సంరక్షణ, జీవ వైవిధ్య పరిరక్షణ లక్ష్యాల సాధనలో మహారాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వం, ఇతర భాగస్వామ్య సంస్థలతో కలిసి మరింత సమన్వయంతో ముందుకు వెళ్తామ"న్నారు.

# నిబద్ధత క్రమశిక్షణకు మారుపేరు ఖాలేషా: నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

**నిబద్ధత క్రమశిక్షణకు మారుపేరు ఖాలేషా: నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి**

**ఆయన అనుభవం నుడా అభివృద్ధికి బాగా ఉపయోగపడింది**

**పదవీ విరమణ సందర్భంగా గజమాలతో ఘనంగా సత్కరించిన కోటంరెడ్డి**





**నెల్లూరు(మీతీర్పు):**
ఖాలేషా అనుభవం నుడా అభివృద్ధికి దోహదపడిందని నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి అన్నారు.. నుడా లో ప్లానింగ్ ఆఫీసర్ గా పనిచేస్తున్న ఖాలేషా పదవీ విరమణ చేశారు.. ఈ సందర్భంగా ఆయన్ని గజమాలతో ఘనంగా సన్మానించారు.. సహనం, క్రమశిక్షణ నిబద్ధతే ఆయన్ని ఈ స్థాయికి తీసుకొచ్చాయని కోటంరెడ్డి కొనియాడారు. ఆయన పదవి విరమణ చెయ్యడం నుడాకు లోటు అని వ్యాఖ్యానించారు. చిన్న గ్రామంలో పుట్టి.. అక్కడే విద్యాబ్యాసం చేసి.. ప్రభుత్వ శాఖలో దాదాపు నాలుగు దశాబ్దాల పాటు ప్రజలకు నిస్వార్ధ సేవ అందించారని అన్నారు. నెల్లూరు మున్సిపాలిటీలో టౌన్ ప్లానింగ్ బిల్డింగ్ ఓవర్సీగా ప్రారంభమైన కాలేషా ఉద్యోగ ప్రస్థానం.. అనేక మున్సిపాలిటీలు మున్సిపల్ కార్పొరేషన్ లో మరియు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీలలో అత్యున్నత స్థాయి బాధ్యతలు సమర్ధవంతంగా నిర్వహిస్తూ విజయవంతంగా సాగిందని అన్నారు..



ఆయన క్రమశిక్షణ నిబద్ధత సాటి ఉద్యోగులు ఆదర్శంగా తీసుకోవాలన్నారు.. రిటైర్మెంట్ అనంతరం ఆయన జీవితం ఆరోగ్యంగా ఆనందంగా సాగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు వెల్లడించారు. చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి తో పాటు నోడా అధికారులు ఎల్టిపీలు కాలేషాని ఘనంగా సన్మానించారు.. ఆయన చేసిన సేవలను కొనియాడారు.. ఈ కార్యక్రమంలో ఎల్టిపీలు తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా వైస్సార్సీపీ నేత చదలవాడ కుమార్ జన్మదిన వేడుకలు

- **చదలవాడ కుమార్ కు జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన వైస్సార్సీపీ అగ్రనేత కామిరెడ్డి రాజారెడ్డి**
- **కె. ఆర్.ఆర్ కార్యాలయంలో అంగరంగ వైభవంగా చదలవాడ కుమార్ జన్మదిన వేడుకలు**

**మీతీర్పు (నాయుడుపేట):**
కామిరెడ్డి రాజారెడ్డి యువసేన కుటుంబ సభ్యులు, నాయుడుపేట మున్సిపల్ మాజీ కో అప్షన్ సభ్యులు, వైస్సార్సీపీ నేత, కామిరెడ్డి రాజారెడ్డి కి అత్యంత సన్నిహితులు, మాజీ టీటీడీ బోర్డ్ చైర్మన్ చదలవాడ కృష్ణమూర్తి తనయుడు చదలవాడ కుమార్ జన్మదిన వేడుకలు కామిరెడ్డి రాజారెడ్డి యువసేన ఆధ్వర్యంలో కామిరెడ్డి రాజారెడ్డి యువసేన కార్యాలయంలో ఘనంగా అంగరంగ వైభవంగా అట్టహాసంగా జరిగాయి. కామిరెడ్డి రాజారెడ్డి యువసేన ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో ముందుగా వైస్సార్సీపీ అగ్రనేత కామిరెడ్డి రాజారెడ్డి చదలవాడ కుమార్ ను శాలువాతో సత్కరించి, పులా మొక్కను అందజేసి, స్వీట్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కామిరెడ్డి రాజారెడ్డి కుటుంబ సభ్యులు అందురు పాల్గొని చదలవాడ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ జిల్లా కార్యదర్శి కామిరెడ్డి రాజారెడ్డి, నాయుడుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జలదంకి వెంకట కృష్ణారెడ్డి, మాజీ జిల్లా



ఎస్సీఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్, మానిటరింగ్ కమిటీ సభ్యులు,వైస్సార్సీపీ యువనేత మవ్విలాపాటి మహేష్, రాఖీ, పాపరెడ్డి చంద్ర రెడ్డి, ముని ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం చేతులు మీదుగా ఫెంక్షన్లు పంపిణీ





**సత్యవేడు(మీతీర్పు):** సత్యవేడు నియోజకవర్గ పరిధిలోని పిచ్చాటూరు మండలంలో సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి అధిములం చేతులు మీదుగా అవ్వతాతలకు ఫెంక్షన్లు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేటి అధిములం మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవ్వాతాతలకు ఉదయం అవుతూనే నిద్రలేపి ఫెంక్షన్లు అందజేస్తున్నారని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సుభిక్షంగా ఉందని చంద్రబాబును ఆశీర్వదించాలని ప్రజలను కోరారు.  ఈ కార్యక్రమంలో పిచ్చాటూరు మండల టిడిపి నాయకులు ఇళంగోవ రెడ్డి మాజీ ఏఎంసీ చైర్మన్, రవి పిచ్చాటూర్ అరణి యార్ ప్రాజెక్టు చైర్మన్ ,వాసు,ఏసు మాజీ సర్పంచ్,వెంగళతురు గ్రామం, మండల అధికారులు స్వర్ణ గ్రామ అధికారులు డిజిటల్ అసిస్టెంట్ మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అవ్వాతాతలకు ఫెంక్షన్ కానుక అందజేసిన ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి





**మీతీర్పు(నెల్లూరు):**
నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలో 19వ డివిజన్ గిలకబావి సంఘంలో ఎన్.టి.ఆర్. భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో  రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పాల్గొని అవ్వాతాతలు కు ఫెంక్షన్లు అందజేశారు. ఉదయం నిద్రలేవగానే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి దర్సనం ఇవ్వడంతో అవ్వా తాతలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ మాట్లాడుతూ, 2 సంవత్సరాల కాలంలో ఇంత మంచి చేసిన కూటమి ప్రభుత్వానికి అండగా నిలబడండి. అని ప్రజలను రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి కోరారు. రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు  సహకారంతో నెల్లూరు రూరల్ నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందిని,  కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి మరియు సంక్షేమం రెండూ రెండు  కళ్ళులా సాగుతున్నాయిని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. పై కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి నూకరాజు మదన్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే సోమిరెడ్డి పై సీఎం చంద్రబాబు ప్రశంసలు జల్లు

- బాగా పనిచేస్తున్నావ్ అంటూ ఎమ్మెల్యే సోమిరెడ్డికి సీఎం చంద్రబాబు కితాబు
- పి4 కార్యక్రమం సర్వేపల్లి నియోజకవర్గంలో అమలు రాష్ట్రానికే ఆదర్శం అంటూ భుజం తట్టిన సీఎం చంద్రబాబు
- పీ4లో సర్వేపల్లి నియోజకవర్గాన్ని రాష్ట్ర స్థాయిలో అత్యుత్తమంగా తీర్చిదిద్దడంపై ప్రశంస
- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పీ4 కార్యక్రమానికి సీఎస్ఆర్ నిధులు అనుసంధానించి సర్వేపల్లిలో రికార్డు స్థాయిలో కార్యక్రమాలు
- చిన్నారులకు 1841 సైకిళ్లు, గ్రామాల్లో సోలార్ వీధిలైట్లు, వాటర్ ప్లాంట్లు, గిరిజన కాలనీల దత్తత, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు తదితర కార్యక్రమాలు చేపట్టడంపై సంతోషం
- గిరిజనుల అభ్యున్నతిపై ప్రత్యేక దృష్టి పెట్టడం, వేలాది మందికి ఆధార్ కార్డులు ఇప్పించేందుకు చర్యలు చేపట్టడంపైనా ఆనందం వ్యక్తం చేసిన సీఎం చంద్రబాబు



**మీతీర్పు(నెల్లూరు):**
మంగళవారం రాత్రి ఉండవల్లిలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో సర్వేపల్లి ఎమ్మెల్యే, మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పీ4 కార్యక్రమాలతో పాటు సర్వేపల్లిలో చేపట్టిన వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రత్యేకంగా రూపొందించిన బుక్ లెట్ ను చంద్రబాబు నాయుడికి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అందజేశారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో పీ4లో భాగంగా చేపట్టనున్న మరో 2 వేల సైకిళ్ల పంపిణీ, వాటర్ ప్లాంట్ల ఏర్పాటు, సోలార్ వీధిదీపాలు, స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లు, హైస్కూళ్లను మోడల్ స్కూళ్లుగా అభివృద్ధి, హాస్పిటల్ నిర్మాణం, ముత్తుకూరు, కృష్ణపట్నం పంచాయతీల దత్తత- కోట్లాది రూపాయలతో ప్రగతి పనులు, తదితర కార్యక్రమాలను ముఖ్యమంత్రి చంద్రబాబు కు ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలియజేశారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఏపీ జెన్ కో, రాజు×రా థర్మల్ పవర్ ప్లాంట్లు, అదానీ కృష్ణపట్నం పోర్టు, 11కి పైగా పామాయిల్ ఫ్యాక్టరీలు, బీపీసీఎల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, విశ్వసముద్ర, కిసాన్ క్రాఫ్ట్ తదితర కంపెనీలు
ఆయా కంపెనీల ఏర్పాటుకు భూములు త్యాగం చేయడంతో పాటు వాటి నుంచి వెలువడుతున్న తీవ్రమైన కాలుష్యాన్ని భరిస్తున్న సర్వేపల్లి ప్రజలు భద్రత గురించి తీసుకున్న చర్యలు గురించి, ప్రజలకు భద్రత కల్పించాలని కోరారు.
వైసీపీ పాలనలో సొంత అవసరాలు, లాభాలను చూసుకుని సీఎస్ఆర్ నిధుల వినియోగాన్ని పూర్తిగా విస్మరించిన అప్పటి పాలకులు గురించి క్షుణ్ణంగా వివరించారు.ఎవరూ పట్టించుకోకపోవడంతో కంపెనీలన్నీ తమ సీఎస్ఆర్ నిధులను గుజరాత్ తో పాటు వివిధ ఉత్తరాది రాష్ట్రాల్లో వినియోగం గురించి వివరించి మన రాష్టానికి ఉపయోగపడే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.కూటమి ప్రభుత్వం వచ్చీరాగానే సీఎస్ఆర్ నిధుల సద్వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టిన సోమిరెడ్డి...కంపెనీల నుంచి వెలువడే కాలుష్యాన్ని భరిస్తున్న ఈ ప్రాంత ప్రజల కోసమే 75 శాతం నిధులను ఖర్చుపెట్టాలని పట్టుబట్టి మరి అభివృద్ధి పనులు చేస్తున్నని వెల్లడించారు.



సోమిరెడ్డి ప్రతిపాదనకు సానుకూలంగా స్పందించి, సహకరించడం ప్రారంభించిన కంపెనీలు .తొలి ఏడాదిలోనే రూ.52 కోట్లకు పైగా సీఎస్ఆర్ నిధులతో వివిధ రకాల అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు.
ప్రస్తుతం రూ34 కోట్లతో వివిధ పనులు చేపట్టేందుకు సన్నాహాలు
ఇదే క్రమంలో సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆలోచనతో ప్రారంభమైన పీ4 కార్యక్రమానికి సీఎస్ఆర్ నిధులు అనుసంధానించి వందలాది కుటుంబాలకు ప్రయోజనం చేకూరేలా చర్యలు చేపట్టిన సోమిరెడ్డి .గతంలో గిరిజన గ్రామం మల్లికార్జునపురంను స్వయంగా దత్తత తీసుకున్న సోమిరెడ్డి..ప్రస్తుతం ఇద్దరు చిన్నారులను దత్తత తీసుకుని వారి బాధ్యతల స్వీకరణ పీ4లో భాగస్వాములై చిన్నారులకు అత్యుత్తమ విద్య అందిస్తున్న నందగోకులం..స్వర్ణభారత్ ట్రస్టు ద్వారానూ ప్రజలకు విద్య, వైద్య సేవలను సర్వేపల్లి నియోజకవర్గ ప్రజలకు అందజేస్తున్నట్లు సిఎం కు ఎమ్మెల్యే సోమిరెడ్డి వివరించారు.

# జనసేన పార్టీ పదవుల్లో నాకు ప్రాధాన్యత ఇవ్వండి:జనసేన పార్టీ నేత పొన్నా కాటయ్య

**సూళ్లూరుపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జి పదవికి తన పేరును పరిశీలించాలని కోరిన పొన్నా కాటయ్య**

**తిరుపతి(మీతీర్పు):**
జనసేన పార్టీ పదవుల్లో ప్రాధాన్యత ఇవ్వండి అని సూళ్లూరుపేట నియోజకవర్గంలో నూతనంగా పార్టీ విస్తరణ బలోపేతం లో భాగంగా చేపట్టిన పదవుల పంపిణీలో తనకు ప్రాధాన్యత ఇవ్వాలని మాజీ మున్సిపల్ కౌన్సిలర్,పట్టణ జనసేన పార్టీ అధ్యక్షులు పొన్నాకాటయ్యవిజ్ఞప్తి చేశారు.సోమవారం తిరుపతికి విచ్చేసిన జనసేన పార్టీ నెల్లిమర్ల ఎమ్మెల్యే తిరుపతి పార్లమెంటు నియోజకవర్గ పరిశీలకురాలు లోకం నాగ మాధవి నికలసి వినతి పత్రం అందజేశారు.అలాగే తాను కొన్ని సంవత్సరాలుగా నియోజకవర్గంలో ప్రజా సేవలో ఉంటున్నానని అలాగే జనసేన పార్టీ ఆవిర్భంలో పార్టీలో చేరి 2024 ఎన్నికల్లో కూటమి అభ్యర్థి సూళ్లూరుపేట నియోజకవర్గంలో విజయం సాధించేందుకు తన వంతు కృషి చేశానన్నారు.దీనిని దృష్టిలో ఉంచుకొని తనకు జనసేన పార్టీ సూళ్లూరుపేట నియోజకవర్గ ఇన్చార్జిగా నియమించే అవకాశాలనుపరిశీలించాలని కోరుతూ లోకం నాగ మాధవికి వినతిపత్రాన్ని అందజేశారు.



# శ్రీ కాళహస్తీశ్వరా స్వామి వారి సేవలో మంత్రి నారా లోకేష్

**ఘనంగా స్వాగతం పలికిన ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి(మీతీర్పు):**
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తనయుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్య మరియు ఐటి శాఖ మంత్రి, యువనేత నారా లోకేష్ దక్షణ కాశీ గా పేరుగాంచిన, ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం, భక్తుల ఆరాధ్య దేవుడు, శ్రీ కాళహస్తీశ్వరా స్వామి వారిని దర్శించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్దకు చేరుకున్న మంత్రి లోకేష్ కు శ్రీ కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి, ఆలయ చైర్మన్ కొట్టే సాయి, అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా మంత్రి లోకేష్ ధ్వజస్తంభం వద్ద మొక్కలు మొక్కి, అనంతరం గురు దక్షణమూర్తి స్వామివారిని దర్శించి, ఆలయంలోకి ప్రవేశించి శ్రీకళహస్తీశ్వరా స్వామి వారిని దర్శించుకున్నారు. అమ్మవారి కి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆశీర్వాద మండపంలో వేద పండితులు వేద ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్ధ ప్రసాదాలను అందజేశారు. ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి, చైర్మన్ కొట్టే సాయి మంత్రి లోకేష్ ను ప్రఖ్యాత కాలంకరి శాలువా తో సత్కరించి, స్వామివారి అమ్మవారి జ్ఞాపికను అందజేశారు.ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు పాల్గొన్నారు.







మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

## దేవాలయ అభివృద్ధికి రూ.25 వేల విరాళం

**-మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**





**పీర్జాదిగూడ :**
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ రాయం చకాలనీలో ఉన్న శ్రీ పంచముఖ హనుమాన్ దేవాలయంలో మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్, నాయకులు ఆకుల మధుకర్, కిరణ్ నాయక్ తదితరులు కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీర్వాదాలు పొందారు. ఈ సందర్భంగా నాయకులు ఆకుల మధుకర్ దేవాలయ అభివృద్ధి కోసం తనవంతు సహకారంగా రూ. 25,000 నగదు విరాళాన్ని ఆలయ కమిటీకి అందజేశారు. ఆలయ అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అభినందనీయమని ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు. అనంతరం మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొల్తూరి మహేష్, నాయకులు ఆకుల మధుకర్లను ఆలయ కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కృష్ణ, వెంకటేష్, సత్తయ్య, చందు, శ్రీనివాస్, సుమన్, అశోక్తో పాటు కాలనీవాసులు, భక్తులు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## భగత్ సింగ్ కాలనీలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

**-మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి**



**పీర్జాదిగూడ :**
మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పీర్జాదిగూడ డివిజన్ భగత్ సింగ్ కాలనీలో ఎన్నాళ్లుగానో ప్రజలను వేధిస్తున్న తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా కీలక అడుగు పడింది. మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ స్థానిక ప్రాంత అభివృద్ధి నిధులతో మంజూరు చేసిన బోర్వెల్ నిర్మాణ పనులను మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి ప్రారంభించారు. భగత్ సింగ్ కాలనీలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండటంతో స్థానిక ప్రజల విజ్ఞప్తి మేరకు ఎంపీ ఈటెల రాజేందర్ బోర్వెల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. పనులు ప్రారంభం కావడంతో కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రజల సమస్యలపై వెంటనే స్పందించి మౌలిక వసతుల కల్పనకు సహకరించిన ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి మాట్లాడుతూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తామని అన్నారు. తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం వంటి సమస్యల పరిష్కారానికి ప్రజాప్రతినిధుల సహకారంతో నిరంతరం కృషి కొనసాగుతుందని తెలిపారు. సీపీఐ కార్యవర్గ సభ్యురాలు లక్ష్మి మాట్లాడుతూ, భగత్ సింగ్ కాలనీ ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న తాగునీటి సమస్యకు ఈ బోర్వెల్ నిర్మాణం శాశ్వత పరిష్కారాన్ని అందించనుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలను గుర్తించి నిధులు మంజూరు చేసిన ఎంపీ ఈటెల రాజేందర్కు, పనులు ప్రారంభించిన మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డికి కాలనీ ప్రజల తరఫున ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు నిర్మల, సీపీఐ భగత్ సింగ్ కాలనీ కన్వీనర్ మహేశ్వరి, సీపీఐ మహిళా అధ్యక్షురాలు జ్యోతి, సీపీఐ నాయకులు బొందయ్య, చంద్రయ్య, నరేష్, మహిపాల్, బీఆర్ఎస్ నాయకులు నరసింహచారి, యాదగిరి, రామకృష్ణ, పవన్, మార్టిన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఐఆర్ పై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సింగిరెడ్డి పద్మారెడ్డి

**-రాజ్యాంగం మనకు ఇచ్చిన అమూల్యమైన హక్కు 'ఓటు'**

**-బోడుప్పల్లో చురుకుగా సాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియ**



**బోడుప్పల్ :**
మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ బోడుప్పల్ సర్కిల్ పరిధిలో ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియ చురుకుగా కొనసాగుతుంది. ఈ సందర్భంగా భీమ్ రెడ్డి నగర్ కాలనీలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియలో మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి పాల్గొని ప్రజలకు ఎస్ఐఆర్ పై అవగాహన కల్పిస్తూ, పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి పద్మా రెడ్డి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత విలువైనదని, అర్హత కలిగిన ప్రతి పౌరుడు ఓటరు జాబితాలో తన పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు, చిరునామాలు, ఇతర వివరాల్లో ఏవైనా మార్పులు ఉంటే వెంటనే సంబంధిత అధికారులను సంప్రదించాలని కోరారు. 18 సంవత్సరాలు నిండిన యువతి, యువకులు వెంటనే ఓటును నమోదు చేసుకోవాలని, ఎన్నికల సమయంలో మాత్రమే కాకుండా ఎప్పటికప్పుడు ఓటరు జాబితాలో తమ వివరాలను పరిశీలించుకోవడం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో బి ఎల్ ఓ రాకేష్, శివ శంకర్, వీరస్వామి, కుమార్, సదానంద్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్పై ఇంటింటా అవగాహన

**-ప్రతి అర్హుడైన ఓటరు పేరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకోవాలి**

**-సౌత్ స్వరూప్ నగర్లో విస్తృత ప్రచారం నిర్వహించిన పంగ మహేందర్ రెడ్డి**



**ఉప్పల్ :**
భారత ఎన్నికల సంఘం దేశవ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని ప్రజలకు చేరువ చేసే లక్ష్యంతో ఉప్పల్ నియోజకవర్గంలోని ఉప్పల్ డివిజన్ పరిధి సౌత్ స్వరూప్ నగర్లో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పంగ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను కలిసి ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రాధాన్యతను వివరించడంతో పాటు ఓటర్ల జాబితాలో తమ వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పంగ మహేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన అత్యంత విలువైన హక్కు అని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ల జాబితాలో ఉండేలా ప్రతి కుటుంబం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పేరు నమోదు కాకపోయినా, వివరాల్లో తప్పులు ఉన్నా లేదా చిరునామా మారినా సంబంధిత దరఖాస్తు పత్రాలను సక్రమంగా నింపి ఎన్నికల అధికారులకు సమర్పించాలని తెలిపారు. అలాగే ప్రత్యేక సవరణ ప్రక్రియలో ప్రజలు నిర్లక్ష్యం చేయకుండా స్వయంగా తమ వివరాలను పరిశీలించుకోవాలని, అవసరమైన మార్పులు, చేర్పులు వెంటనే చేయించుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం అందిస్తున్న అవకాశాన్ని ప్రతి అర్హుడైన ఓటరు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఇంటింటా ప్రచారం సందర్భంగా ప్రజలకు ఎస్ఐఆర్ దరఖాస్తు ప్రక్రియ, అవసరమైన ధ్రువీకరణ పత్రాలు, దరఖాస్తుల సమర్పణ విధానం గురించి వివరించారు. ఎలాంటి సందేహాలు ఉన్నా బూత్ స్థాయి అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బూత్ స్థాయి అధికారులు అజయ్ కుమార్, ఉమా, శివకుమార్ చిలుకూరు శ్రీకాంత్, మామిళ్ల రాజు, జ్ఞానేశ్వర్ తది

# మున్సిపల్ కార్మికులను పర్మనెంట్ చేయాలి

**26 వేల వేతనాలు పెంచాలని మంత్రి కొండా సురేఖ ఇల్లు ముట్టడి**






**హనుమకొండ :**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పారిశుద్ధ్య పనులు నిర్వహిస్తున్న 65 వేల మంది మున్సిపల్ కార్మికులకు 26 వేల కనీస వేతనాలు అమలు చేయాలని, మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని శాశ్వత పనులకు శాశ్వత ఉద్యోగులను నియమించాలని, సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు కనుగుణంగా పట్టణాలు, నగరాలలో పనిచేస్తున్న సేవలు, పారిశుద్ధ్య పనులు, శాశ్వత ప్రాతిపదిక పనులు కాబట్టి వెంటనే తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేస్తూ 8 గంటల పని విధానాన్ని అమలు చేయాలని, లేబర్ కోడ్స్ లో భాగంగా తెస్తున్న 12 గంటల పని విధానాన్ని రద్దు చేయాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని, పరకాల పట్టణంలో తొలగించిన 20 మంది కార్మికుల కుటుంబాలను నుండి వెంటనే రీప్లే చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపులో భాగంగా మంగళవారం సిఐటియు మున్సిపల్ యూనియన్ ఆధ్వర్యంలో హనుమకొండ అంబేద్కర్ విగ్రహం నుండి వందలాదిమంది మున్సిపల్ కార్మికులు ప్రదర్శనగా బయలుదేరి రాంనగర్ లోని మంత్రి కొండా సురేఖ ఇంటిని ముట్టడించి ధర్నా చేయడం జరిగింది. ఇంటి వద్ద భారీకేడ్లు ఏర్పాటు చేసి కార్మికులను ఆపాలని ప్రయత్నం చేస్తే భారీ కేట్లను తోసుకొని మంత్రి ఇల్లు ముట్టడికి పరిగెత్తారు దీంతో తీవ్ర ఉద్రిక్తత వాగ్వాదము తోపులాట జరిగింది. ఈ, కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి ప్రభుత్వం రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు రెండు కూడా దేశంలో రాష్ట్రంలో కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ పరిపాలన కొనసాగిస్తున్నాయని విమర్శించారు. అలాగే కేంద్ర బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలు రద్దుచేసి కార్పొరేట్ సంస్థలకు దోచి పెట్టేందుకు నాలుగు లేబర్ కోడ్స్ ను తెచ్చి కార్మిక వర్గానికి ఉరితాలుగా మారాయని రమేష్ విమర్శించారు. అంతేకాదు కేంద్ర బిజెపి లేబర్ కోడ్స్ తెస్తే తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని అమలు చేస్తూ ఎనిమిది గంటల పనిని 10 గంటలుగా మారుస్తూ నిండు అసెంబ్లీలో తీర్మానం చేయడం జరిగిందని అందుకే బిజెపికి కాంగ్రెస్కి పెద్ద తేడా లేదని కార్మిక వ్యతిరేక విధానాలలో దొందూ దొందే అని తీవ్రంగా విమర్శించారు. రెండున్నర సంవత్సరాలు గడిచినా కాంగ్రెస్ ప్రభుత్వము మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని రాబోయే కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గద్దెదించాలని రమేష్ కార్మికులకు పిలుపునిచ్చారు. అనంతరం ఉప్పలయ్య మాట్లాడుతూ.. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేము అధికారంలోకి వస్తే మున్సిపల్ కార్మికులకు 26,000 కనీస వేతనం అమలు చేస్తామని కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలోను హామీ ఇవ్వడం జరిగిందని అధికారంలోకి వచ్చాక కార్మికులకు ఇచ్చిన వాగ్దానాలను గాలికి వదిలేసి ఈరోజు ఉద్యోగులు కార్మికులకు రెండవ పిఆర్సి ప్రకటించకుండా కార్మికుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఉప్పలయ్య విమర్శించారు. ఈ రాష్ట్రంలో మున్సిపల్ కార్మికులు తెల్లవారక ముందే లేచి అందరికన్నా ఎక్కువగా పని చేస్తూ అందరికన్నా తక్కువ జీతాలు పొందుతూ తమ ఆరోగ్యాలను పణంగా పెట్టి ఈ రాష్ట్ర ప్రజల ఆరోగ్యాలను కాపాడుతూ కార్మికులు బలవుతూ పనిచేస్తున్న మున్సిపల్ కార్మికులకు కనీస వేతనాలు పెర్మనెంట్ చేయడానికి మనసు రావడంలేదని విమర్శించారు. బొట్ల చక్రపాణి మాట్లాడుతూ.. మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులు తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించేంతవరకు ఐక్యంగా మిలిటెంట్ పోరాటాలు నిర్వహించాలని అన్నారు. మన పక్క రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో 24 వేల కనీస వేతనాలు పొందుతున్నారని దేశంలో రాజస్థాన్ హర్యానా పంజాబ్ ఒరిస్సాలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికులను పెర్మనెంట్ చేయడం జరిగిందని తెలంగాణ రాష్ట్రంలో కూడా పెర్మనెంట్ చేయాలని అందుకోసం మున్సిపల్ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా చలో హైదరాబాద్ లాంటి పెద్ద ఉద్యమాలు అవసరమైతే సమ్మె చేయడానికి అయినా కార్మికులు సిద్ధపడాలని అట్లయితేనే ఈ మొండి ప్రభుత్వం దిగిరాక తప్పదని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన మెమొరండం మాజీ ఎమ్మెల్సీ కొండా మురళికి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ప్రభుత్వం దృష్టికి మున్సిపల్ కార్మికుల సమస్యలను తీసుకెళ్తానని మంత్రి కొండ సురేఖ కి సమస్యలు చెప్పి పరిష్కరించే విధంగా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మున్సిపల్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఆర్ కోటీశ్వర్, బరుపట్ల మహేష్, జిల్లా కోశాధికారి వై బాబు, మున్నంగి రఘు, ఎర్ర నరేష్, కొట్టే మల్లయ్య, టి సునీల్, మంద అనిల్, పరకాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు మడికొండ ప్రమోద్, సిహెచ్ నాగరాజు, ఐలయ్య, సుమన్, హనుమకొండ జిల్లా నాయకులు శ్రీధర్, సంఘాల రాజు, మైదం కుమార్, మంద చిన్ని, అనిల్, సువర్ణ, శ్రీలత, బాంధవి, ఎస్ బిక్షపతి, ఎర్ర సుధాకర్, ఎలేందర్, ఎం రవి, ఎర్ర కిరణ్ శ్యాంసుందర్, సుజాత, డి తిరుమల, సంఘాల కొర్నిల్ తో పాటు వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియ పారదర్శకంగా సాగాలి: వజ్రేష్ యాదవ్,మందుముల పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్ :**
భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహిం చబడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ అన్నారు. మంగళవారం ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డితో కలిసి రామంతాపూర్ డివిజన్ పరిధిలోని 280, 281, 282, 283, 284 పోలింగ్ కేంద్రాలను సందర్శించి క్షేత్రస్థాయిలో ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరుగుతూ విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులతో మాట్లాడి ఓటర్ల నమోదు, మార్పులు, సవరణల పురోగతిపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అర్హులైన ఏ ఒక్క ఓటరు పేరు కూడా పొరపాటున జాబితా నుంచి తొలగిపోకుండా అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. అలాగే బోగస్ ఓట్లకు అవకాశం లేకుండా ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేయాలని కోరారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ప్రతి పౌరుడికి అత్యంత విలువైన హక్కు అని పేర్కొన్న వారు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ శ్రేణులు ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రజలకు అండగా నిలిచి, అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఓటర్ల నమోదు, సవరణ ప్రక్రియలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా బూత్ స్థాయి ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని, ప్రతి అర్హుడైన ఓటరికి న్యాయం జరిగేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మొహమ్మద్ రఫీక్, పీసీసీ ప్రతినిధి మహమ్మద్ తోఫీక్, తవడబోయిన గిరిబాబు, వల్లపు శ్రీకాంత్ యాదవ్, పూస సత్తయ్య, సంధ్యారాణి, గాయత్రి గౌడ్, అంబిక, తబస్సుం, అన్నపూర్ణ, శ్రీనివాస్ యాదవ్, జలీల్ పాషా, ఆదినారాయణ గౌడ్, బొక్క సురేష్, గరిక సుధాకర్, అబ్దుల్ మతీన్, అశోక్, స్వామి, సూరి, తోట శంకర్, ఐకాన్ సాయి సుధాకర్, పూస బాలరాజ్, ఎర్ర అశోక్ తదితరులు పాల్గొన్నారు.

మీ తీర్పు
నిజం మా ధర్మం
ప్రజల పక్షమే మా స్వరం

# మాకు న్యాయం చేయండి

**-అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదు**

**హనుమకొండ**



మాకు న్యాయం చేయాలని కోరుతూ ములుగురోడ్ సమీపంలో రంగంపేటలో నివసిస్తున్న దుబాసి సత్యప్రసాద్ కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. మంగళవారం తమ ఇంటి ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దుబాసి సత్యప్రసాద్ మాట్లాడుతూ.. ఇంటి ముందున్న ప్రభుత్వ భూమిలో పోలీస్ శాఖ వారు భవనాన్ని నిర్మిస్తున్నారని అన్నారు అయితే మా ఇంటి ముందు ఉన్న బాటను కూడా కబ్జా చేసి కడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇంటిముందు గోడ కట్టే ప్రయత్నం చేస్తుండడంతో అడ్డుకున్నామని తెలిపారు. ఇంటి ముందు గోడ కడితే మేము ఎలా నడవాలని వారు ప్రశ్నించారు. మా తాతల నుంచి ఇల్లు కట్టుకొని ఉంటున్నామని వారు తెలిపారు పలుమార్లు అధికారులు చుట్టూ తిరిగిన ఏ మాత్రం పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ వరంగల్ పోలీస్ కమిషనర్ స్పందించి ఇంటి ముందు ఉన్న బాట ప్రాంతాన్ని వదిలిపెట్టాలని వేడుకుంటున్నారు.

# రైతు భరోసా నిధుల విడుదల

**శంకరపట్నం:**



మండల పరిధిలోని కాచాపూర్ గ్రామ రైతువేదికలో మంగళవారం రైతు. భరోసా నిధుల విడుదల కార్యక్రమం అధికారులు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీడీవో అనిత మాట్లాడుతూ రైతు సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అన్నారు. రైతు భరోసా నిధులు రైతులకు పెట్టుబడి సహాయంగా ఉపయోగపడతాయన్నారు కార్యక్రమంలో సర్పంచ్ ఊకంటి మాధవి- మధుకర్, ఉప సర్పంచ్ లింగంపల్లి కృష్ణారెడ్డి'ఏ ఈ ఓ రాజకుమార్ సంబంధిత శాఖ అధికారులు గ్రామమ పంచాయతీ పాలకవర్గం, రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ కూకట్పల్లి నూతన అధ్యక్షుడిగా వెంకటరెడ్డి యక్కంటి ఎన్నిక

**- నూతన కార్యవర్గానికి ఘన సన్మానం**



**కూకట్పల్లి :**
సేవా కార్యక్రమాలకు చిరునామాగా నిలిచిన లయన్స్ క్లబ్ కూకట్పల్లి 2026--2027 సంవత్సరానికి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకుంది. ఈ ఎన్నికల్లో ప్రముఖ సామాజిక సేవకుడు వెంకటరెడ్డి యక్కంటి (ఐస్ క్రీమ్) క్లబ్ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయనతో పాటు శ్రీనివాస రెడ్డి గువ్వల కార్యదర్శిగా, కె. శ్రీనివాస రెడ్డి కోశాధికారిగా ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఎన్నికల కార్యక్రమం రీజనల్ చైర్పర్సన్ సంతోష్ కుమార్ నల్లా పర్యవేక్షణలో, ప్రస్తుత అధ్యక్షుడు ఎన్. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా ఎన్నికైన నూతన అధ్యక్షుడు వెంకటరెడ్డి యక్కంటి మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ ఆశయాలకు అనుగుణంగా సమాజ సేవకు మరింత ప్రాధాన్యత ఇస్తామని తెలిపారు. విద్య, వైద్యం, పర్యావరణ పరిరక్షణ, రక్తదాన శిబిరాలు, పేదలకు అవసరమైన సహాయం, యువతకు సేవా కార్యక్రమాలు వంటి అనేక సామాజిక కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపట్టేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. సభ్యులందరి సహకారంతో క్లబ్ ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తామని విశ్వాసం వ్యక్తం చేశారు. అనంతరం క్లబ్ సభ్యులు నూతన కార్యవర్గాన్ని పుష్పగుచ్ఛాలు, శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు. నూతన నాయకత్వంలో లయన్స్ క్లబ్ కూకట్పల్లి మరిన్ని సేవా కార్యక్రమాలతో సమాజానికి ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్కు చెందిన పలువురు సభ్యులు, సేవా కార్యక్రమాల్లో భాగస్వాములైన ప్రముఖులు పాల్గొని నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేశారు. కూకట్పల్లి ప్రాంతంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తరించే దిశగా నూతన బృందం కృషి చేయాలని సభ్యులు ఆకాంక్షించారు.

# రాజపురం గ్రామానికి కొత్త సబ్ స్టేషన్ మంజూరు



**అన్నపురెడ్డిపల్లి :**
మండల పరిధిలోని పెంట్లం గ్రామంలో గల సబ్ స్టేషన్ ను తెలంగాణ రాష్ట్ర యన్పిడిసియల్ సిఎండి వరుణ్ రెడ్డి, ఆకస్మికంగా సందర్శించి సబ్ స్టేషన్ని పరిశీలించారు. విద్యుత్ సరఫరా ఏ విధంగా ఉంది అని నేరుగా చూసారు. మండలంలో నాణ్యమైన విద్యుత్ ప్రజలకు అందిస్తున్న ఏఈ తరుణ్, ని అభినందించారు. మండల పరిధిలోని రాజపురం గ్రామంలో నూతంగ మంజూరు అయిన సబ్ స్టేషన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. సబ్ స్టేషన్ మండలంలో రెండు ఉండటం వలన మండల ప్రజలకు విద్యుత్ సమస్యలు తీరుతాయి అని అన్నారు. రాజపురం గ్రామానికి 33/11 కేవీ సబ్ స్టేషన్ మంజూరు చేయడం పట్ల గ్రామ పెద్దలు భీమిరెడ్డి రామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, దుబాకులరాము, గణపతి రెడ్డి, చినముత్యం, బన్నె చెన్నారావు సిఎండి వరుణ్ రెడ్డి, ను సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మహేందర్, డీఈ రంగస్వామి, ఏడీఏ రవికుమార్, అన్నపురెడ్డిపల్లి ఏఈ తరుణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏఐఎస్ఎఫ్ ఉప్పల్ మండల అధ్యక్షుడిగా మహమ్మద్ అజీమ్ పాషా

**- విద్యార్థి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న అజీమ్ పాషా**



**ఉప్పల్ :**
అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఉప్పల్ మండల అధ్యక్షుడిగా మల్లాపూర్కు చెందిన మహమ్మద్ అజీమ్ పాషా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉప్పల్ మండల మహాసభను ఘనంగా నిర్వహించగా, ఏఐఎస్ఎఫ్ మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి అన్వర్ నూతన మండల కమిటీని ప్రకటించారు. ఈ సందర్భంగా అన్వర్ మాట్లాడుతూ, మహమ్మద్ అజీమ్ పాషా విద్యార్థి సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలు, పోరాటాల్లో చురుకుగా పాల్గొంటూ విద్యార్థి లోకానికి సేవలందిస్తున్నారని తెలిపారు. సంఘం సిద్ధాంతాలకు ఆకర్షితుడై సంస్థ బలోపేతానికి విశేషంగా కృషి చేసిన ఆయన సేవలను గుర్తించి ఉప్పల్ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వెల్లడించారు. నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మహమ్మద్ అజీమ్ పాషా మాట్లాడుతూ, ఉప్పల్ మండల పరిధిలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి నిరంతరం పోరాటం చేస్తానని అన్నారు. ప్రభుత్వ విద్య బలోపేతం, విద్యార్థుల హక్కుల పరిరక్షణ, విద్యా రంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఏఐఎస్ఎఫ్ను మండలంలో మరింత బలోపేతం చేస్తూ విద్యార్థుల కోసం ఉద్యమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు. మహాసభలో మండల కార్యదర్శిగా మహేష్ కుమార్, ఉపాధ్యక్షులుగా కిరణ్, అరవింద్, ఆశ్రఫ్, కిరణ్, సహాయ కార్యదర్శులుగా సాజల్, ఇర్ఫాన్, అలీ, భరత్ ఎన్నికయ్యారు. కౌన్సిల్ సభ్యులుగా ఉదీప్, బన్నే, సాయి, యోగి, అవినాష్, దీపక్, పవన్, ఆతీఫ్, షోయిబ్తో పాటు మరో 20 మంది సభ్యులను ఎన్నుకున్నారు. నూతన కమిటీ ఎన్నిక సందర్భంగా ఏఐఎస్ఎఫ్ నాయకులు, విద్యార్థులు నూతన పదాధికారులకు శుభాకాంక్షలు తెలియజేస్తూ, విద్యార్థి సమస్యల పరిష్కారంలో సమిష్టిగా కృషి చేయాలని ఆకాంక్షించారు.

# హనుమాన్ టెంపుల్ ప్రహరీ గోడ కూల్చివేతకు వ్యతిరేకంగా హిందూ సంఘాల ఆందోళన

- "దేవాలయ గోడను కూల్చి హిందువుల మనోభావాలను దెబ్బతీయొద్దు".
- బీజేపీ యువమోర్చ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్



**"రోడ్డు విస్తరణలో వివక్ష ఎందుకు?" - కుమార్ యాదవ్**

**కూకట్ పల్లి**
రోడ్డు విస్తరణ పనుల నేపథ్యంలో ఎల్లమ్మబండ చౌరస్తాలో ఉన్న హనుమాన్ ఆలయ ప్రహరీ గోడను తొలగించేందుకు అధికారులు గుర్తులు (మార్కింగ్) వేయడంపై హిందూ సంఘాలు, భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఆలయ పరిరక్షణకు డిమాండ్ చేస్తూ హనుమాన్ టెంపుల్ ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. సౌత్ ఇండియా షాపింగ్ మాల్ నుండి గాజులరామారం వెళ్లే ప్రధాన రహదారి విస్తరణలో భాగంగా ఆలయ గోడను కూల్చివేయాలని అధికారులు చర్యలు ప్రారంభించడంతో స్థానిక హిందూ సంఘాల ఆధ్వర్యంలో, బీజేపీ జిల్లా నాయకుడు కమలాకర్ రెడ్డి నేతృత్వంలో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమంలో బీజేపీ యువమోర్చ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్ పాల్గొని ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.

ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన కుమార్ యాదవ్ రోడ్డు విస్తరణలో సమానత్వం పాటించడం లేదని ఆరోపించారు. ధనవంతుల ఇళ్ల వద్ద రోడ్డు వెడల్పును 80 అడుగులకు పరిమితం చేస్తూ, నిరుపేదల నివాసాలు ఉన్న ప్రాంతాల్లో మాత్రం 100 అడుగుల విస్తరణ చేపట్టడం అన్యాయమని అన్నారు. ఒక వర్గానికి అనుకూలంగా, మరొక వర్గానికి ప్రతికూలంగా వ్యవహరించడం సరైన విధానం కాదని పేర్కొన్నారు. హనుమాన్ ఆలయ ప్రహరీ గోడను కూల్చడం ద్వారా హిందువుల మనోభావాలు దెబ్బతింటాయని, ప్రభుత్వం వెంటనే ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని డిమాండ్ చేశారు. "దేవాలయాన్ని లక్ష్యంగా చేసుకోవడం వెనుక కారణం ఏమిటి?" స్థానిక ఎమ్మెల్యే కావాలనే కక్షసాధింపు ధోరణితో ఆలయ గోడను తొలగించే ప్రయత్నం జరుగుతోందని కుమార్ యాదవ్ ఆరోపించారు. ఈ నిర్ణయం వెనుక ఉన్న కారణాలను ప్రజలకు వెల్లడించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి ఆలయానికి ఎలాంటి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని, రోడ్డు విస్తరణకు ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించాలని సూచించారు.

**బీజేపీ రాష్ట్ర నాయకుల మద్దతు......**

బీజేపీ రాష్ట్ర నాయకుడు కేశవరావు మాట్లాడుతూ హిందువుల మనోభావాలను గౌరవించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఆలయాలను పరిరక్షించేలా ప్రభుత్వం తక్షణ నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. నిరసనలో పాల్గొన్న నాయకులు ఈ నిరసన కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకుడు కమలాకర్ రెడ్డి, యువమోర్చ మాజీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కుమార్ యాదవ్తో పాటు రామరాజు, దుర్గాప్రసాద్, కృష్ణంరాజు, నరసింహాచారి, రాజు, వెంకటస్వామి, శ్రీనివాస్ రెడ్డి, తిరునగరి శ్రీనివాస్, రమేష్, సంతోష్, ప్రవీణ్, రాహుల్, నరసింహ, శ్రీను, భరత్, బాలు, అంజి, మురళి తదితర బీజేపీ నాయకులు, హిందూ సంఘాల ప్రతినిధులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఓటరు హక్కు ప్రతి పౌరుడి బాధ్యత

- సర్ కార్యక్రమంలో ఇంటింటికీ తిరిగిన బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్



**కూకట్ పల్లి :**
ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనే లక్ష్యంతో వెంకటేశ్వర నగర్ డివిజన్లో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశ్వంత్ కుమార్ పాల్గొని, సంబంధిత బూత్ లెవల్ ఆఫీసర్ (బీఎల్ఓ) రాధికతో కలిసి ఇంటింటికీ వెళ్లి ఓటరు నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్తగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న యువత నుండి ఫారం-6 దరఖాస్తులను స్వీకరించడంతో పాటు, ఓటరు జాబితాలో పేర్ల చేర్పు, తొలగింపు, చిరునామా మార్పు, ఇతర సవరణల ప్రక్రియపై ప్రజలకు అవగాహన కల్పించారు. అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని బీఎల్ఓకు సూచించారు. ఈ సందర్భంగా అశ్వంత్ కుమార్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు అత్యంత విలువైన హక్కు మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి బాధ్యత కూడా అని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువకుడు, యువతి తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కు ద్వారానే ప్రజలు తమ నాయకత్వాన్ని ఎన్నుకునే అవకాశం లభిస్తుందని, అందువల్ల ప్రతి అర్హుడి పేరు ఓటరు జాబితాలో ఉండటం అత్యంత అవసరమని పేర్కొన్నారు. అదేవిధంగా, ఓటరు జాబితాలో పేర్లు చేర్చుకోవాలనుకునే వారు, చిరునామా మార్పు చేయించుకోవాల్సిన వారు, వ్యక్తిగత వివరాల్లో సవరణలు చేయించుకోవాల్సిన వారు లేదా అర్హత లేని పేర్ల తొలగింపునకు సంబంధించి ఫారం-6, ఫారం-7, ఫారం-8లను సంబంధిత అధికారులకు అందజేసి సర్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఇంటింటి ప్రచారంలో ప్రజలు కూడా ఉత్సాహంగా పాల్గొని తమ వివరాలను పరిశీలించుకోవడంతో పాటు అవసరమైన దరఖాస్తులను సమర్పించారు. ఓటరు జాబితా పరిశుభ్రంగా, పారదర్శకంగా ఉండేందుకు ఎన్నికల సంఘం చేపట్టిన ఈ ప్రత్యేక కార్యక్రమానికి ప్రజలు పూర్తి సహకారం అందించాలని అశ్వంత్ కుమార్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సిద్ధులు, శ్రీనివాస్, సాగర్, నరేందర్ ప్రసాద్, రమణ, భాష, బూత్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సర్ కార్యక్రమం ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించి ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయాలని నాయకులు ఆకాంక్షించారు.

# సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్లో పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు,సిబ్బందికి ఘన వీడ్కోలు



**సైబరాబాద్ /కూకట్పల్లి, :**
సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయశీ ఆడిటోరియంలో ఈ రోజు 14 మంది పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బందికి పదవీ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐ సెల్లో సేవలందించిన ఎస్ఐ జాకీర్ హుస్సేన్, సీటీసీలో పనిచేసిన ఎస్ఐ వెంకట్ రెడ్డి, షాబాద్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన ఎస్ఐ శంకర్ రెడ్డి, సనత్నగర్ పోలీస్ స్టేషన్కు చెందిన ఎస్ఐ నాగరాజులు, పీసీఆర్కు చెందిన ఎస్ఐ షేక్ షబుద్దీన్, రామచంద్రాపురం పోలీస్ స్టేషన్లో పనిచేసిన ఎస్ఐ నారాయణ గౌడ్, షీ టీమ్లో సేవలందించిన ఎస్ఐ శ్రీనివాస్, ఆమనగల్ పోలీస్ స్టేషన్లో పనిచేసిన ఎస్ఐ సీతారాం రెడ్డి పదవీ విరమణ పొందారు. వీరితో పాటు ఆమనగల్ పోలీస్ స్టేషన్కు చెందిన ఏఎస్ఐ ఎస్. మురళీధర్, మాదాపూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించిన ఏఎస్ఐ మాణిక్ రెడ్డి, సీఏఆర్ హెడ్క్వార్టర్స్కు చెందిన ఏఆర్ఎస్ఐ సుబ్బరాయుడు, సీఏఆర్ హెడ్క్వార్టర్స్లో పనిచేసిన ఏఆర్ఎస్ఐ మాణిక్ రెడ్డి, పీసీఆర్ సైబరాబాద్లో సేవలందించిన పీసీ ఎ. లక్ష్మణ్ నాయక్, నార్సింగి పోలీస్ స్టేషన్కు చెందిన హెచ్.జి. ఎం. నగేష్, సగర్వంగా పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా సైబరాబాద్ సీపీ డాక్టర్ ఎం. రమేష్ మాట్లాడుతూ,లి పదవీ విరమణ పొందుతున్న తన సహచర పోలీసు అధికారులు, సిబ్బందికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం పాటు సేవలందించిన ప్రతి ఒక్కరికీ ఎన్నో అనుభవాలు, మధుర జ్ఞాపకాలు ఉంటాయని అన్నారు. జీవితంలో సగానికి పైగా కాలాన్ని పోలీస్ శాఖకు అంకితం చేస్తూ, కుటుంబం కంటే విధులకే అధిక ప్రాధాన్యం ఇచ్చి ప్రజల భద్రత కోసం అహర్నిశలు కృషి చేశారని కొనియాడారు. పోలీస్ కుటుంబ సభ్యులు కూడా ఎంతో క్రమశిక్షణతో, సహనంతో పోలీసు ఉద్యోగుల సేవలకు అండగా నిలిచారని, వారి త్యాగం కూడా అభినందనీయమని పేర్కొన్నారు. పదవీ విరమణ పొందుతున్న అధికారులు, సిబ్బంది ఆయురారోగ్యాలతో, ఆనందంగా, కుటుంబ సభ్యులతో సుఖసంతోషాలతో విశ్రాంతి జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. అలాగే, అవసరమైన సందర్భాల్లో పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు, సిబ్బంది తమ అనుభవాలను, సేవలను పోలీస్ శాఖతో పంచుకుంటూ శాఖ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. అనంతరం పదవీ విరమణ పొందిన అధికారులు, సిబ్బందిని ఘనంగా సత్కరించి జ్ఞాపికలతో పాటు వారి పెన్షన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ డీసీపీ శ్రీమతి టి. అన్నపూర్ణ, ఎస్ బీ డీసీపీ సుధీంద్ర, క్రైమ్స్ డీసీపీ ముత్యం రెడ్డి, సీఏఆర్ హెడ్ క్వార్టర్స్ డీసీపీ సంజీవ్, ఏడీసీపీలు, ఏసీపీలు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొని పదవీ విరమణ పొందిన సహచరులకు శుభాకాంక్షలు తెలిపారు.

## నవీకరణ సర్వే సమర్థంగా పూర్తి చేయాలి




**బాపట్ల :**
ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా నవీకరణపై చేపట్టిన సర్వే సమర్థంగా పూర్తి చేయాలని భారత ఎన్నికల సంఘం అధికారి పన్వన్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో మంగళవారం ఢిల్లీ నుంచి భారత ఎన్నికల సంఘం వీక్షణ సమావేశం నిర్వహించారు. ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ సమర్థంగా పూర్తి చేయాలని భారత ఎన్నికల సంఘం అధికారి పన్వన్ కుమార్ ఆదేశించారు. బి ఎల్ ఓ లు క్షేత్రస్థాయిలో ఇంటింటా ఓటర్ల సర్వే ప్రక్రియ సమర్థంగా నిర్వహించాలన్నారు. బి ఎల్ వో లో సక్రమంగా పనిచేయకపోతే వేరొకరిని నియమించాలన్నారు. సర్వే ప్రక్రియ నాణ్యతా ప్రమానాలతో ఉండాలన్నారు. ఓటర్ల మ్యాపింగ్ పొరపాట్లు లేకుండా చేయాలన్నారు. సాంకేతిక సమస్యలు తలెత్తకుండా చూడాలని ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశానికి జిల్లా నుంచి జిల్లా ప్రత్యేక అధికారిగా నియమితులైన పౌర సరఫరాల శాఖ రాష్ట్ర కమిషనర్ కన్నబాబు, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, హాజరయ్యారు. అనంతరం జిల్లాలో జరుగుతున్న సర్వే ప్రక్రియపై జిల్లా ప్రత్యేక అధికారిగా నియమితులైన కన్నబాబు కు జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ నివేదిక అందజేశారు. జిల్లాలో 1,212 బిఎల్ఓ లు ఉన్నారని, 71.82 శాతం ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ పూర్తయినట్లు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ, డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, ఆర్డీవో హరికుమార్, కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ, తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలి



**బాపట్ల :** ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా మ్యాపింగ్ ప్రక్రియ పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. వేటపాలెం మండలం పొట్టిసుబ్బయ్యపాలెం గ్రామంలో కలెక్టర్ మంగళవారం పర్యటించారు. ప్రత్యేక సంక్షిప్త సవరణ ఓటర్ల జాబితా సర్వేలో భాగంగా ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 2002 ఓటర్ల జాబితాను 2025 ఓటర్ల జాబితాకు మ్యాపింగ్ చేస్తున్నామని కలెక్టర్ స్పష్టం చేశారు. ఓటర్ల మ్యాపింగ్ ప్రక్రియ సమర్థంగా చేపట్టాలన్నారు. కొండూరి పోతురాజు నివాసానికి చేరుకుని క్షేత్రస్థాయిలో విచారణ జరిపారు. ప్రస్తుతం జాబితాలో ఉన్న వారి వివరాలు, 23 ఏళ్ల క్రితం జాబితాలో ఉన్న వారిని అనుసంధానిస్తూ ఓటు మ్యాపింగ్ చేయించారు. పొట్టి సుబ్బయ్య పాలెంలో ఓటరు మ్యాపింగ్ ప్రక్రియ తక్కువగా జరగడంపై సంబంధిత బి ఎల్ ఓ ను నిలదీశారు. మ్యాపింగ్ ప్రక్రియ వేగంగా చేపట్టాలని, నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. లేకుంటే సంబంధిత బి ఎల్ ఓ, తహసిల్దార్ లపై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఆయన వెంట ఆర్డీఓ ఎస్.నరసింహారావు, తహసిల్దార్, తదితరులు పాల్గొన్నారు

## మహిళలు చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం



**బాపట్ల** మహిళలు చిన్నారుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ తెలిపారు. రేపల్లె పోలీస్ స్టేషన్లో 2022 జూన్ 22న లైంగిక దాడికి పాల్పడిన కేసులో నిందితుడికి న్యాయస్థానం యావజ్జీవ కారాగార శిక్ష విధించినట్లు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పెయింట్ పనికి వచ్చిన ముద్దాయి యేసు బాబు జ్వరంగా ఉన్న మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడటంతో బాలిక తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. క్లూస్ టీం సహాయంతో సంఘటన స్థలంలో భౌతిక ఆధారాలను సేకరించి పూర్తి సాదారాలతో న్యాయస్థానంలో చార్జిషీట్ దాఖలు చేశామన్నారు. తెనాలి స్పెషల్ కోర్టులో కేసు విచారణకు రాగా సాక్షులు ఎలాంటి భయాందోళన కాకుండా కోర్టులో నిర్భయంగా సాక్ష్యం చెప్పేలా అవగాహన కల్పించి నేరాన్ని రుజువు చేశామన్నారు. న్యాయమూర్తి ఇందిరా ప్రియా దర్శిని నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతోపాటు 10000 రూపాయలు జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారని అలాగే బాధితురాలికి ప్రభుత్వం తరపున నాలుగు లక్షల పరిహారం అందజేయాలని ఆదేశించారు. ఆపరేషన్ దండయాన కార్యక్రమం ద్వారా మహిళలు చిన్నారుల పట్ల అఘాయిత్యాలకు పాల్పడిన వారికి కఠిన శిక్షలు పడే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. కేసులో నిందితుడికి శిక్ష పడేలా కృషిచేసిన పోలీస్ అధికారులు కోర్ట్ మానిటరింగ్ సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

## ఉద్యోగ విరమణ జీవితం ప్రశాంతంగా గడపాలి



**బాపట్ల :** ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు తుది శ్వాస వరకు సంతోషంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ అన్నారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖల్లో సుదీర్ఘకాలం పాటు విధులు నిర్వహించి, 2026 జూన్ 30వ తేదీన ఉద్యోగ విరమణ పొందుతున్న ఉద్యోగులకు ప్రాజెక్ట్ డైరెక్టర్ మెప్మా వారి ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయ ఆవరణలోని ఈ టి సి హాల్ నందు సామూహిక ఉద్యోగ విరమణ సన్మాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పదవీ విరమణ పొందిన ఉద్యోగుల సుదీర్ఘ సేవకు జిల్లా యంత్రాంగం తరపున ధన్యవాదాలు తెలిపారు. వారిని పూలదండలు, శాలువాలు, జ్ఞాపికలు మరియు మొక్కలు అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మంగళవారం వివిధ శాఖల నుండి 102 మంది ఉద్యోగ విరమణ పొందటం చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఉద్యోగ విరమణ పొందిన ప్రభుత్వ ఉద్యోగులను సగౌరవంగా వీడ్కోలు పలుకు ఈ కార్యక్రమం మీకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందని ఆయన అన్నారు. ఉద్యోగులుగా మీరు చేసిన సేవకు విలువ కట్టలేమని అన్నారు. మీకు కృతజ్ఞులు తెలపడం ఒక బాధ్యత అని ఆయన అన్నారు. ఇప్పటివరకు మీరు మీ కుటుంబం కొరకు, ఉద్యోగంలో కష్టపడ్డారు. ఇకనుండి మీ గురించి ఆలోచించండని ఆయన అన్నారు. మీకు వచ్చిన డబ్బును మీకోసం కొంత ఉంచుకోమని మీ ఆర్థిక స్తోమత, ఆరోగ్యం చూసుకోవాలన్నారు. మీరు ఒకరిపై ఆధారపడకుండా ఉండే విధంగా చూసుకోవాలన్నారు. మీరు మీ ఇంట్లో సంతోషాన్ని పెంచే విధంగా ఉండాలన్నారు. కుటుంబంలో ఆస్తి గొడవలు లేకుండా చూసుకోవాలన్నారు. దానివలన మీకు మనశ్శాంతి కలుగుతుందన్నారు. ఉద్యోగ విరమణ తో మీ వయసు అయిపోలేదని ఇప్పటినుండి కొత్త జీవితం మొదలు పెట్టాలని ఆయన ఆకాంక్షించారు. మీ వంతు సమాజానికి సహాయపడాలని ఆయన సూచించారు. చివరి శ్వాస వరకు సంతోషంగా ఉంటూ చుట్టూ ఉన్నవారిని సంతోషంగా ఉంచాలని ఆయన అన్నారు. మీరు ఇంట్లో ఒక ప్రధాన స్తంభం వంటి వారని ఇంట్లోని పిల్లలను బాగా చూసుకోవాలని మీరు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆయన అన్నారు.
ఈ కార్యక్రమంలో ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులు తమ ఉద్యోగ జీవితంలో వారు సాధించిన విజయాలు, అనుభవాలను పంచుకున్నారు. జిల్లా పరిపాలన తమ సేవలను గుర్తించి సన్మానించడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి గంగాధర్ గౌడ్, జిల్లా వైద్యాధికారి విజయమ్మ, జిల్లా విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ నాయక్, పిడి మెప్మా ఆనందం సత్యపాల్, పరిపాలనాధికారి మల్లికార్జున రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, పదవీ విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లాలో విలేకరుల పిల్లలకు 50 శాతం ఫీజు రాయితీ

-ఉత్తర్వులు జారీ చేసిన జిల్లా కలెక్టర్ డా.వినోద్ కుమార్

-డిఈవోలు, ఎంఈవోలకు స్పష్టమైన ఆదేశాలు

-కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలియజేసిన బాపట్ల డిస్ట్రిక్ట్ ఎడిటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్



**బాపట్ల :** బాపట్ల జిల్లాలో ఉన్న అర్హులైన జర్నలిస్టుల పిల్లలందరికి 50 శాతం ఫీజు రాయితీ కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. ఈ మేరకు మంగళవారం బాపట్ల జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వి ఉత్తర్వులను విడుదల చేశారు. జర్నలిస్టుల పిల్లలకు ప్రతీ ఏటా ప్రయివేటు స్కూల్స్ లో ఫీజు రాయితీ కల్పిస్తున్నారు. ప్రత్యేకంగా ప్రయివేటు స్కూల్స్ యాజమాన్యాలు జర్నలిస్టుల పిల్లలకు 50 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుంది. ఈ క్రమంలో ఈ ఏడాది 2026 సంవత్సరంలో కూడా బాపట్ల జిల్లాలో జర్నలిస్టుల పిల్లలకు స్కూలు ఫీజులో 50శాతం రాయితీ కల్పించాలని బాపట్ల డిస్ట్రిక్ట్ ఎడిటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరుపున బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ ను కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది. ఈ క్రమంలో బాపట్ల జిల్లా కలెక్టర్ డా వినోద్ కుమార్ దీనికి సంబంధించిన ఉత్తర్వులను విడుదల చేశారు. ఈ మేరకు అన్ని ప్రయివేటు స్కూల్స్ విధిగా జర్నలిస్టుల పిల్లలకు ఫీజులో 50 శాతం రాయితీ కల్పించాలని స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశారు. దీనికి సంబంధించి డిఇవోలు, ఎంఈవోలకు కూడా స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. తాజాగా జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఉత్తర్వులు ప్రకారం అన్ని ప్రయివేట్ స్కూల్స్ యదాతధంగా జర్నలిస్టుల పిల్లలకు 50శాతం ఫీజు రాయితీ కల్పించాలని అన్ని ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలను బాపట్ల డిస్ట్రిక్ట్ ఎడిటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టు పిల్లలకు ఫీజుల విషయంలో ప్రత్యేక చొరవ చూపించిన బాపట్ల జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ కు, బాపట్ల డిస్టిక్ ఎడిటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చేగుడి మరియదాసు, సెక్రటరీ చప్పిడి వెంకట్రావు, ట్రెజరరీ జంగం దాసు, ఆర్గనైజింగ్ సెక్రటరీ దగ్గుమల్లి రాజా అంబేద్కర్, కాగిత స్టాలిన్ బాబు మరియు అసోసియేషన్ సభ్యుల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇనాం భూముల పట్టాలకు మోక్షం

ఎమ్మెల్యే ఏలూరి చొరవతో వేగం పుంజుకున్న ప్రక్రియ

మంత్రి అనగాని ద్వారా సీఎస్ దృష్టికి

జూలై 8న క్యాబినెట్‌లో నిర్ణయం తీసుకునే అవకాశం

నాలుగు గ్రామాల్లో 3,067 మంది రైతులకు ఊరట



**పర్చూరు :**
దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఇనాం భూముల సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు పడుతున్నాయి. పర్చూరు, మార్టూరు మండలాల పరిధిలోని నాలుగు గ్రామాల్లో రైతువారీ పట్టాల మంజూరు ప్రక్రియ వేగం పుంజుకుంది. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు నిరంతర కృషి ఫలితంగా ఈ అంశం ప్రభుత్వ ఉన్నతస్థాయికి చేరింది. ఆయన విజ్ఞప్తి మేరకు రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సమస్యను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దృష్టికి తీసుకెళ్ళి సత్వర పరిష్కారం కోరారు. ఇనాం భూముల అంశంపై ఎమ్మెల్యే ఏలూరి గతంలోనూ పలుమార్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి అనగాని సత్యప్రసాద్, సీసీఎల్ఏ కమిషనర్, జిల్లా కలెక్టర్ల దృష్టికి తీసుకెళ్లి రైతులకు పట్టాలు మంజూరు చేయాలని కోరిన విషయం తెలిసిందే. ఆయన కృషి ఫలితంగానే ప్రస్తుతం ప్రభుత్వం ఈ దిశగా చర్యలు వేగవంతం చేసినట్లు తెలుస్తోంది.
పర్చూరు నియోజకవర్గంలోని మార్టూరు మండలం లక్కవరం, జంగమహేశ్వరపురం, పర్చూరు మండలం ఎడుబాడు, చెన్నుంబొట్ల అగ్రహారం గ్రామాల్లో 70–80 ఏళ్లుగా రైతులు ఇనాం, ఎస్టేట్ భూములను సాగు చేసుకుంటున్నా పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే ఏలూరి రెవెన్యూ మంత్రికి వివరించారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు లేకపోవడంతో సంక్షేమ, సబ్సిడీ పథకాల ప్రయోజనం అందడం లేదని, వెంటనే పట్టాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనికి కమిషనర్ సానుకూలంగా స్పందిస్తూ సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.
ఎమ్మెల్యే సిఫారసుతో మంత్రి అనగాని సత్యప్రసాద్ ఈ అంశాన్ని సీఎస్ దృష్టికి తీసుకెళ్లడంతో, సీసీఎల్ఏ స్థాయిలో పెండింగ్‌లో ఉన్న ప్రతిపాదనలను వేగంగా పరిశీలించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. రెవెన్యూ శాఖ వివరాల ప్రకారం పర్చూరు మండలం చెన్నుంబొట్ల అగ్రహారంలో 803.02 ఎకరాలపై 518 మంది, ఎడుబాడులో 1,104.75 ఎకరాలపై 630 మంది, మార్టూరు మండలం లక్కవరంలో 565.84 ఎకరాలపై 390 మంది, జంగమహేశ్వరపురంలో 2,465.27 ఎకరాలపై 1,529 మంది రైతులు ఆధారపడి జీవిస్తున్నారు. మొత్తం నాలుగు గ్రామాల్లో 4,938.88 ఎకరాల ఇనాం భూమిపై 3,067 మంది రైతుల భవితవ్యం ముడిపడి ఉంది. సర్వేలు, నోటిఫికేషన్లు, నివేదికల ప్రక్రియలు పూర్తయినప్పటికీ కొన్ని ప్రతిపాదనలు సీసీఎల్ఏ స్థాయిలో పెండింగ్‌లో ఉండటంతో పట్టాల మంజూరులో జాప్యం జరిగింది. ప్రస్తుతం సీఎస్ స్థాయిలోనూ సమీక్ష జరుగుతున్న నేపథ్యంలో, ఈ నెల 8న జరగనున్న రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో ఇనాం భూముల అంశంపై కీలక నిర్ణయం వెలువడే అవకాశం ఉన్నట్లు సమాచారం. క్యాబినెట్ ఆమోదం లభిస్తే దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న వేలాది మంది రైతులకు త్వరలోనే పట్టాలు లభించే వీలుంటుందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

Owned By : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121, TIRUPATIDistrict,, A.P, Editor At : PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict,, A.P,
Published: PULAMBETI RAGHAVENDRA KUMAR, SULLURPETA-524121,TIRUPATIDistrict, A.P, Mobil No: 8309210219, Printed By :PHANITHA RAMGRAPHICS & PRINTERS, KAVALI-524201, Nellore District, A.P, Mobile: 9441960993